# 22వ వార్డ్ కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన పొంగులేటి



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం పట్టణ పరిధిలోని 22 వ వార్డు సఫాయి బస్తి లో డి యం ఎఫ్ నిధులతో నిర్మించి కమ్యూనిటీ హాల్ ను రాష్ట్ర రెవెన్యూ గృహ, సమాచార శాఖ మంత్రి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి ,కొత్తగూడెం శాసనసభ్యులు కూనమంనేని సాంబశివరావు లు సంయుక్తంగా శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో పేదవాడి ప్రభుత్వమని, ఇందిరమ్మ రాజ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు.

2వ పేజీలో...

సూర్య
దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి...




శనివారం 4, జనవరి 2025
8 పేజీలు



- జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విస్తృత పర్యటన
- రెండు కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ప్రారంభం
- జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి కలెక్టర్ ప్రత్యేక చొరవ

కొత్తగూడెంలో

# ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియం కోసం కృషి చేస్తాం : మంత్రి పొంగులేటి



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ )- జిల్లా పర్యటన సందర్భంగా సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డ గ్రామం నుండి బృందావనం వరకు ఆర్&బి నిధులతో 2 కోట్ల వ్యయంతో మూడు కిలోమీటర్ల వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముందంజలో ఉన్నామన్నారు . ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి లో వెనుకబడి ఉందని,స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని అన్నారు.

వివరాలు 2 లో..

## కేబినెట్‌లో మహిళా మంత్రి

# పదవి ఎవ్వరికో..?



- రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకుంటుందా ..?
- 33% మహిళా రిజర్వేషన్ తో రేవంత్ రెడ్డి సర్కారు లో చోటు దక్కించుకునే లేడి మినిస్టర్ ఎవ్వరు ..?
- ఈసారి కేబినెట్ విస్తరణలో ఎస్సీ మహిళకు ప్రాధాన్యత ఉందా..?ఉంటే...ఆ అదృష్టవంతురాలు సత్తుపల్లి ఎమ్మెల్యే నా ..?

సత్తుపల్లి సూర్య (మేజర్ న్యూస్) : ఏడాది పాలనతో విజయోత్సవాలు జరుపుకుంటూ ముందుకు దూసుకెళ్తున్న రేవంత్ రెడ్డి సర్కారు ఇక వెనక్కి తిరిగి చూసుకునే పని లేకుండానే విజయవంతంగా ప్రజా పాలన కొనసాగిస్తుంది. దశాబ్దాల కాలం తరువాత తెలంగాణా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆచితూచి అడుగులు వేస్తుంది. ఎలాంటి తారతమ్యం లేకుండా ప్రజా పాలన ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతుందని ప్రజల్లో నమ్మకాన్ని ఉంచిన నాయకుడు సిఎం రేవంత్ రెడ్డి. హైకమాండ్ నిర్ణయాలతో రాష్ట్రంలో ఎక్కడా ఎలాంటి రాజకీయ సంక్షోభం రాకుండా తన మార్కు చూపిస్తూనే.. అందరిని కలుపుకుంటూ పాలన కొనసాగిస్తున్నాడు. అయితే ఏడాది ప్రజా పాలన పూర్తికాగానే కేబినెట్ లో కొందరి పని తీరు పై అసహనం వ్యక్తం అవుతున్నట్లు గ్రహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కేబినెట్ లో విస్తరణ దిశగా వ్యూహాత్మక ఆలోచనలకు తెర లేపారు. రాష్ట్రంలో జరిగే ప్రతి పరిణామాలను హైకమాండ్ కు తెలియజేస్తూ... సహచర మంత్రుల సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు.

2లో



- జూలై 15 లోగా మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి కావలసిందే
- రిటైనింగ్ వాల్ భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి
- ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఏడు రోజులలో నివేదిక అందించాలి
- రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

# దశాబ్దాల సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) : దశాబ్దాల నుండి ఖమ్మం పాలేరు నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న మున్నేరు వాగు ముప్పు సమస్యకు మరో ఏడు నెలల్లోగా శాశ్వత పరిష్కారం లభిస్తుందని రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్నేరు నది ఒడ్డున ముంపునకు గురవుతున్న నివాస కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపుతూ నదీ తీరం వెంబడి రూ.690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్‌సిసి రిటైనింగ్‌వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జూలై 15 వ తేదీలోగా ఎట్టి పరిస్థితులలోనూ పనులను పూర్తి చేసి తీరాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రివర్యులు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ పై సమీక్షించారు.

2లో

## గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లతో మంత్రి సీతక్క చర్చలు సఫలం



- మంత్రి సీతక్క విజ్ఞప్తి మేరకు సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించిన సిఆర్ టిలు
- రేపటి నుంచి విధుల్లో చేరుతున్నట్లుగా ప్రకటన

3లో

సూర్య
www.suryaa.com
శనివారం 4, జనవరి 2025

# 22వ వార్డ్ కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన పొంగులేటి

మొదటి పేజీ తరువాయి

గత బిఆర్ ఎస్ ప్రభుత్వం వడ్డీ చేసి పోతే ప్రతి నెల వడ్డీ అసలు రూ 6500 కోట్లను కడుతూ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వాన్ని నడుపుతున్నామన్నారు. రాబోయే కొద్ది రోజులో ఈ పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెంలో సాధ్యమైనన్నీ ఎక్కువ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే బాధ్యత గృహ నిర్మాణ శాఖమంత్రిగా తాను తీసుకుంటానని హామీ ఇస్తున్నాన న్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమంనేని సాంబశివరావు మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలో 3 టౌన్ రోడ్డు విస్తరణ బాధ్యత ఎం పి రామసహాయం రఘు రామిరెడ్డి బాధ్యత తీసుకుని కేంద్ర ప్రభుత్వ తో మాట్లాడి చేస్తానన్నారు. అలాగే కొత్తగూడెం ఎయిర్ పోర్టు, కోర్పొరేషన్ పనులు చేసుకోబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ,జిల్లా కలెక్టర్ జితీశ్ పాటిల్, జిల్లా ఎస్పి రోహిత్‌రాజ్ పురపాలక కమిషనర్ టి శేషాంజనేయ స్వామి, పురపాలక చైర్మన్ కాపు సీతాలక్ష్మి 22వ వార్డు కౌన్సిలర్ జయంతి మసూద్, మాజీ కౌన్సిలర్ ఎస్కె మసూద్, కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, కొత్వాల్ శ్రీనివాస్,వై శ్రీనివాస్ రెడ్డి,బాలిశెట్టి సత్యభామ,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కేబినెట్‌లో మహిళా మంత్రి పదవి ఎవ్వరికో..!?

మొదటి పేజీ తరువాయి



ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణ లో 33% మహిళలకు రిజర్వేషన్ కలిపిస్తూ కేబినెట్ లో స్థానం కల్పించాలని సూచించారు. మరి అలాంటి పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి కేబినెట్ లో ఎస్టీ కు చెందిన సీతక్క, కొండా సురేఖ కు మంత్రులుగా కొనసాగుతున్నారు. మంత్రి వర్గంలో 33% మహిళలకు చోటు దక్కే అవకాశం ఎవరికి ఉందో అనే అంశం ఇప్పుడు రాష్ట్రం అంతట చర్చనీయాంశం గా మారింది. మరో వైపు కులాల వారిగా పరిశీలిస్తే ఎస్సీ మహిళకు రేవంత్ రెడ్డి సర్కారులో మంత్రి పదవి లేకపోవడంతో ఇప్పుడు ఒకవేళ కేబినెట్ విస్తరణ జరిగితే ఆ అదృష్టం ఎవ్వరికి వరిస్తుంది అనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోంది. ఖమ్మం జిల్లా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి వృత్తి రీత్యా వైద్యురాలు. వైద్య వృత్తి చేస్తూనే రాజకీయాల్లోకి అడుగు పెట్టింది. మొదటి ప్రయత్నంలోనే ఎమ్మెల్యేగా పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గా గెలుపును కైవసం చేసుకొని 60 ఏళ్ల సత్తుపల్లి రాజకీయ చరిత్రలో తొలి మహిళా ఎమ్మెల్యే గా గెలుపును కైవసం చేసుకున్నారు. నిరంతరం ప్రజల్లో తిరుగుతూ...ప్రజా సమస్యల పై దృష్టి సారిస్తూ 100 రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ప్రజా పాలన అందించేలా 150 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణ పనులు చెయ్యడం సత్తుపల్లి నియోజక వర్గ ప్రజల్లో ఆనందానికి అవధులు లేవు అని కొందరు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. విద్యావేత్త అయ్యుండటం, వృత్తి రీత్యా వైద్యురాలు కావడం, అదేవిధంగా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సేవ కే అంకితమైన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కి ఏడాది పాలన మంచి పేరు ను తెచ్చుకోవడం జరిగింది. నియోజక వర్గం లో ఒక్క ఎమ్మెల్యే ఉండి అన్ని సంక్షేమ పథకాలు అమలు జరిగేలా, నియోజక వర్గంలోనీ ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడం లాంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కి మంచి కీర్తి ప్రతిష్టలు అందేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుందా..? ఒకవేళ అలాంటి ఆలోచన చేస్తే ఆ స్థానం ఎస్సీ ఎమ్మెల్యే గా, మహిళా ఎమ్మెల్యే గా, నియోజక వర్గ ప్రజలకు ప్రజా పాలన అందించడంలో డాక్టర్ మట్టా రాగమయి తన భర్త డాక్టర్ మట్టా దయానంద్ తో కలిసి నియోజక వర్గ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో చేస్తున్న కృషికి పెద్ద పీట వేసినట్టు అవుతుందని కొందరు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నాలుగైదు దశాబ్దాలకు పైగానే కాంగ్రెస్ కుటుంబం గా పేరుమోసిన మట్టా కుటుంబం నుంచి వచ్చిన డాక్టర్ మట్టా దయానంద్ దంపతులు కూడా వైద్య సేవలతో ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. 60 ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన సత్తుపల్లి నియోజక వర్గానికి తొలి సారిగా మహిళా ఎమ్మెల్యే గా గెలుపొందడం, నియోజక వర్గంలోనీ ప్రతి గ్రామంలోనూ రాజకీయంగా పట్టు సాధించడం, వర్గ విభేదాలకు తావులేకుండా అందరితో కలిసిపోతు కాంగ్రెస్ పార్టీ పురోగతి కోసం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దంపతులు ఇద్దరూ కలిసి కష్టపడం అధిష్టానం గుర్తించడం వీరికి కలిసివచ్చే అంశంగా కూడా జిల్లా రాజకీయాల్లో చర్చలు జరుగుతున్నాయి. అయితే కొత్తగా ఏర్పడే కేబినెట్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం లో 33% వాటా మహిళలకు ప్రాధాన్యం కలిపిస్తుందా.? అదేవిధంగా ఎస్సీ మహిళా మంత్రులు రేవంత్ రెడ్డి కేబినెట్ లో లేకపోవడంతో ఈసారి ఎస్సీ మహిళా ఎమ్మెల్యే కు కేబినెట్ లో చోటు దక్కుతుందా..? అనే అంశాలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చర్చకు తెర లేపాయి. ఏది ఏమైనా ప్రజల్లో తిరుగుతూ ప్రజా సంక్షేమం తో పాటుగా అభివృద్ధి వైపు దృష్టి సారిస్తున్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కి మహిళా విభాగం నుంచి ఎస్సీ మహిళా ఎమ్మెల్యే గా మంత్రి వర్గ విస్తరణలో డాక్టర్ మట్టా రాగమయి కు చోటు దక్కుతుందేమో వేచి చూడాల్సిందే మరి. ఒకవేళ ఈ ప్రచారం నిజం అయితే ఖమ్మం జిల్లా లో సత్తుపల్లి నియోజక వర్గానికి మహర్దశ పట్టినట్లె అంటున్నారు కొందరు రాజకీయ విశ్లేషకులు.

# కొత్తగూడెంలో ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియం కోసం కృషి చేస్తాం : మంత్రి పొంగులేటి







మొదటి పేజీ తరువాయి

ప్రతి సంవత్సరం జనవరి మూడో తారీఖున రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం లో భాగంగా 657 కోట్ల రూపాయలు ఖర్చుతో అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించామని ,గత ప్రభుత్వం హాస్టల్ పిల్లలకు ఇవ్వని మౌలిక వసతులు మా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని హాస్టల్స్ లో 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగింది.కొత్తగూడెంలోని రామవరం ప్రాంతంలో ఎయిర్పోర్ట్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని , అందుకోసం కొత్తగూడెం రుద్రంపూర్ ప్రాంతంలోని సింగరేణి, అటవీ, ప్రవేట్ భూములను ఏర్పాటు చేసుకొని రాబోవు ఆరు నెలల్లో కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేస్తాం అని అన్నారు . సింగరేణి కొత్తగూడెం ప్రాంతంలో అన్ని రకాల మౌలిక సదుపాయాల ఏర్పాటు,కొత్తగూడెంలో ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియం కోసం కృషి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం సాధించుకొని ప్రతి ఆడబిడ్డకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట ఏయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేయడం జరిగింది.గత ప్రభుత్వం ప్రభుత్వ హాస్టల్లో చదువుకున్న పేద విద్యార్థులకు కనీసం భోజనం పెట్టలేని పరిస్థితి ఈనాడు ఇందిరమ్మ రాజ్యంలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు

. - జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి కలెక్టర్ ప్రత్యేక చొరవ జిల్లాలో విస్తృతంగా పర్యాటక రంగం అభివృద్ధి చేయాలనే ప్రత్యేక ఆలోచనలతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చొరవతో ఈ ఏరు పండగను రూపొందించడం జరిగిందన్నారు. ఈ పండుగను జనవరి 9న వైకుంఠ ఏకాదశి శుభదినం సందర్భంగా , ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ప్రారంభం సందర్భంగా నిర్వహిస్తున్నారు. ఏరు అనేది ఈ జిల్లాలో మాట్లాడే గిరిజన భాషలో "నీరు" అని అర్థం. ఈ పేరు గోదావరి నది , ఘాట్ల చుట్టూ నిర్వహించే వేడుకలను ప్రతిబింబించేందుకు ఎంపిక చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆలోచనలో భాగంగా ఈ పండుగ భద్రాచలం, కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం ఆలయం, గోదావరి నది , బోటింగ్, కనకగిరి శిఖరం, గిరిజన గ్రామ అనుభవం, కిన్నెరసాని డ్యామ్ మరియు జింకల పార్కు వంటి పర్యాటక ప్రదేశాలపై దృష్టిని సారించేందుకు ప్రత్యేకంగా ఉంటుందన్నారు .అనంతరం పాల్వంచ మండలం రెడ్డిగూడెం గ్రామంలో 1 కోటి 70లక్షల రూపాయలతో హై లెవెల్ బ్రిడ్జి కు మంత్రి శంకుస్థాపన చేశారు.పాల్వంచ బైపాస్ రోడ్డుకు కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి సీతారాంపట్నం నుండి పాండురంగాపురం గ్రామం వరకు 10 కోట్ల రూపాయల వ్యయం తో పాండురంగాపురం బ్రిడ్జి వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాహుల్, ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాల సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి 234 ఎకరాల భూమి అవసరం ఉండగా 64 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉండగా 170 ఎకరాలు పట్టా భూములు ఉన్నాయని వెంటనే ఈ భూములను సేకరించడానికి యజమానులతో మాట్లాడి యుద్ధ ప్రతిపాదికన భూసేకరణ జరపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో మున్నేరు వాగు పొంగి పొర్లడం వల్ల ఖమ్మం, పాలేరు నియోజకవర్గం ప్రజలు తరచూ వరద సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇటువంటి పరిస్థితిని నియంత్రించడానికి రిటర్నింగ్ వాల్ నిర్మాణం ఒకటే పరిష్కారం అని అన్నారు. రిటైనింగ్ వాల్ డిజైన్ చేసే సమయంలో చెక్ డ్యాం ప్రవాహం పరిగణలోకి తీసుకున్నారా, నగరంలోని క్యాచ్ మెంట్ ఏరియా నుంచి వచ్చే వరద అంచనా ఎంత వంటి వివరాలను ఈ సందర్భంగా మంత్రి గారు ఆరా తీశారు. ప్రతి నెల రెండు రోజులు ఈ పనులను తనిఖీ చేయడం జరుగుతుందని, ప్రతి రోజూ ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక తయారు చేసుకోవాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఫీల్డ్ లెవల్లో ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు పనుల పురోగతి వివరాలు వాట్సాప్ లో అప్ డేట్ చేయాలని అన్నారు. మున్నేరు నది ఎఫ్.ఎస్.టి. వివరాలు తెలుసుకున్న మంత్రి, గత సెప్టెంబర్ లో వచ్చిన విధంగా భారీ వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్ లో పాటించాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ ఎంజాయ్ మెంట్ సర్వే రెండు రోజులలో పూర్తి చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ కు తెలిపారు. ఎన్.ఎస్.పి. సంబంధించిన భూములు, ఖమ్మం అర్బన్ లోని భూములు ఎంత సేకరించాలి, దానికి నిర్దేశించుకున్న ప్రణాళిక ఇటువంటి పూర్తి వివరాలు నివేదికలు ఉండాలని మంత్రి పేర్కొన్నారు. మున్నేరు నది బఫర్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాల వివరాలు, ఖమ్మం అర్బన్ పరిధిలో ప్రభుత్వ భూములలో జరిగిన ఆక్రమణలకు సంబంధించి వారం రోజులలో పూర్తి నివేదిక అందించాలని రెవెన్యూ డివిజన్ అధికారిని ఆదేశించారు. భూ సేకరణ కోసం సంబంధిత రైతులతో సంప్రదింపులు జరిపేందుకు నిపుణుల కమిటీ నియమించుకోవాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చూడాలని అన్నారు. ఎంజాయ్ మెంట్ సర్వేలో ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములుగా క్రింది స్థాయి సిబ్బంది ఎక్కడైనా ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎక్కడ ఎటువంటి అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో మున్నేరు నది వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ, నిధులపై ప్రణాళిక తయారు చేశామని అన్నారు. గతంలో ఎన్నడు మున్నేరు నది వద్ద లక్షా 70 వేల క్యూసెక్కుల మించి వరద రాలేదని, సెప్టెంబర్ 2024 లో మాత్రం 3 లక్షల 12 వేల క్యూసెక్కులకు పైగా వరద వచ్చిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని 3 లక్షల 50 వేల క్యూసెక్కుల ప్రవాహం సామర్థ్యం, 15 మీటర్ల ఎత్తు , 6 మీటర్ల వెడల్పుతో రూరల్, అర్బన్ ప్రాంతంలో 8.5 కిలోమీటర్ల చొప్పున 17 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్ కొరకు శాస్త్రీయంగా తయారు చేశామని అన్నారు. రిటైనింగ్ వాల్ సంబంధించి 234 ఎకరాల 20 గుంటల భూసేకరణలో ప్రభుత్వ భూమి 60 ఎకరాలు 31 గుంటలు ఉందని, ప్రైవేట్ భూముల 173 ఎకరాల 29 గుంటల భూమి ఉందని, 28 నిర్మాణాలు తొలగించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** మొండికుంట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవం రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిలవాళ్ళు అర్పించిన మాజీ ఎంపీటీసీ కమటం నరేష్. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రముఖ సంఘ సేవకురాలు, దేశంలో తొలి మహిళ ఉపాద్యాయురాలు, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన శ్రీమతి సావిత్రి బాయి పూలే జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు మహిళలు చదువు ధ్వారనే జీవితంలో ఉన్నతమైన స్థాయికి వస్తారని సమాజంలో గౌరవించబడతారని చెప్పిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే మహిళలందరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా సీనియర్ మహిళా ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండబత్తుల ఉపేందర్,కొప్పుల శ్రీనివాసరెడ్డి, రామిడి శంబరెడ్డి,తోట నాగయ్య, కొల్లు నర్సిరెడ్డి,పదురి నరసింహ రెడ్డి,సంజీవరెడ్డి,పర్వత నరేష్,రమణారెడ్డి,ముస్కూ వీరారెడ్డి,కందల కృష్ణమూర్తి , గంగారెడ్డి, కందిమల్ల సత్యనారాయణ రెడ్డి, మారొాజు కృష్ణమాచారి,పాయం రమేష్ ,కోసూరి రాములు ,గొడుగు వెంకన్న,శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డికి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ లీడర్స్...





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డిని శుక్రవారం ఆయన అభిమానులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాదులోని ఆయన ఛాంబర్ లో కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగిలేటి ఆయురారోగ్యాలతో, నిత్యం వర్ధిల్లి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పేద ప్రజలకు అందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావు గంగాధరరావు, కోటగిరి సత్యంబాబు ,చిన్న శెట్టి యుగంధర్, ఎర్ర గొర్ల రాధాకృష్ణ, (రాధాయ్య ) మళ్ళా చిన్నా, తదితరులు ఉన్నారు.

## అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు





**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని అంకంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలలో మహిళా చైతన్యవంతురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం శారద మాట్లాడుతూ మహిళలకు కూడా విద్య అవసరమని మహిళలను చైతన్యవంతులు చేయడం కోసం ఆనాడు ఉద్యమాలు నిర్వహించి మహిళల శ్రేయస్సు కోసం నడుంబిగించిన వీర వనిత సావిత్రిబాయి పూలే అని ఆమె ఉద్యమాలను గుర్తు చేసుకున్నారు. ఈ క్రమంలోనే నేడు మహిళలందరూ విద్యావంతులుగా సమాజంలో జీవనం సాగిస్తున్నారంటే సావిత్రిబాయి పూలే చేసిన ఉద్యమాలే కారణమని శారద అన్నారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయినీలకు శాలువాలతో ఘనంగా సన్మానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీలతో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల తో మంత్రి సీతక్క చర్చలు సఫలం



**భద్రాచలం ఐటిడిఏ, సూర్య (మేజర్ న్యూస్)–** గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల (సిఆర్ టి) తో మంత్రి సీతక్క చర్చలు సఫలం అయ్యాయి. ఉద్యోగ క్రమబద్ధీకరణ, మినిమం టైం స్కేల్ మినహా అన్ని డిమాండ్లకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ప్రతినెలా ఐదో తారీకు లోపు జీతాలు, మహిళా టీచర్లకు 180 రోజుల ప్రసూతి సెలవులు, డెత్ బెనిఫిట్స్ మంజూరు చేస్తామని మంత్రి సీతక్క హామీ నిచ్చారు. ఉద్యోగ క్రమబద్ధీకరణ, మినిమం టైం స్కేల్ డిమాండ్లపై ముఖ్యమంత్రి చర్చించి మరోసారి సమావేశం అవుదామని మంత్రి సీతక్క చెప్పారు. ఆదివాసి గిరిజన విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి సీతక్క కోరారు. పదేళ్లుగా మీ సమస్యలు పెండింగ్లో ఉన్నాయి.. ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నామని మంత్రి స్పష్టం చేసారు. సి ఆర్ టి సేవలను పొడగిస్తూ ఇప్పటికీ ముఖ్య మంత్రి ఫైల్ పై సంతకం చేశారని మంత్రి సీతక్క గుర్తు చేసారు. మంత్రి సీతక్క విజ్ఞప్తి మేరకు సమ్మె విరమిస్తున్నట్లు సిఆర్ టిలు ప్రకటించి నేటి నుంచి విధుల్లో చేరుతున్నట్లుగా తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** మహిళా సాధికారత, మహిళా హక్కుల కోసం మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించేందుకు పాటుపడిన భారతదేశపు తొలి మహిళ అధ్యాపకురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దిండిగల రాజేందర్ మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ కంటే ముందు కాలంలో అగ్రవర్ణాలు తప్ప మిగతా పురుష సమాజాన్ని చదవనీయకుండా అడ్డుపడుతు ఇబ్బందులకు గురి చేసే కరుడుగట్టిన చాందస్తవాదుల కాలంలో జ్యోతిరావు పూలే భార్య సావిత్రిబాయి పూలే భర్త ఆదేశాన్ని శిరసా వహించి ఎంతో ధైర్యంతో ప్రాణాలను పణంగా పెట్టి స్త్రీ విద్యకు నడుము కట్టిందన్నారు. మూర?పు అగ్రవర్ణాల ఇబ్బందులను అధిగమించి స్త్రీ విద్యను ప్రోత్సహించి స్వయంగా పాఠశాలను ఏర్పాటుచేసి చదువు చెప్పిన ధీరవనిత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సుదర్శనం రంగనాథ్, నాయకులు బౌసింగ్, ఘాజి, అబ్దుల్ నబీ,జబ్బార్, హరికృష్ణ, రాజశేఖర్,సనా రాజేష్, సర్దార్,హరిప్రసాద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర పబ్లిక్ స్కూల్లో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



**అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్లో శుక్ర వారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయినులను సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డ రమేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి సేవలను కొనియాడారు. పాఠశాలలో బోధిస్తున్న ఉపాధ్యాయినులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ మృతి



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని రాజాపురం (నర్సాపురం) గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ నూకల రామదాసు (65) శుక్రవారం ఉదయం మృతి చెందాడు. ఆయన మృతి చెందడంతో కుటుంబ సభ్యులు ఆవేదనకు గురయ్యారు. పంచాయతీ పరిధిలో ప్రతిరోజు గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించే వ్యక్తి అకస్మాత్తుగా మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అల్ముకున్నాయి. ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, ఎంపీఓ షేక్ షాబ్నా , మాజీ ఎంపీటీసీ భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు . గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కార్యదర్శి షేక్ పాషా దహన సంస్కారాల నిమిత్తం రూ 10 వేల ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. గ్రామాలను శుభ్రం చేయడంలో మల్టీపర్పస్ వర్కర్లు ముఖ్యపాత్ర పోషిస్తున్నారని అకాలంగా మృతి చెందిన రామదాసు కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నిట్ట సుదర్శన్ పై హత్యాయత్నం కేసులో మిగిలిన ఇద్దరి రిమాండ్

**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)–** గత ఎడాది అక్టోబర్ 17 న ఇల్లందు మండలం, జగదాంబ గుంపు వద్ద జర్నలిస్ట్ నిట్ట సుదర్శన్ పై జరిపిన హత్యాయత్నం, దాడి కేసులో నిందితులైన ఆముదాల ప్రసాద్, గడ్డం అనిల్ అనే వ్యక్తులను శుక్రవారం నాడు కోర్టులో హాజరు పరిచినట్లు ఇల్లందు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ తెలిపారు. ఈ కేసులో మొత్తం ఎనిమిది మంది నిందితులకు గాను గతంలో ఆరుగురిని రిమాండ్ చేశారు. అయితే ఆముదాల ప్రసాద్ కు సంబంధించిన కుల ధ్రువీకరణ పత్రం రెవెన్యూ శాఖలో లో కొంత ఆలస్యం జరగడం మూలంగా పోలీసులు కోర్టకు అందించడంలో కొంత జాప్యం జరిగినట్లు తెలిసింది.

## ఉత్తమ సేవలకు రాష్ట్ర స్థాయి సావిత్రిబాయి పూలే పురస్కారం

### ఎర్రగుంట పీహెచ్సీ ఏఎన్ఎమ్ కు ప్రధానం



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవలు అందించిన మహిళలకు సావిత్రిబాయి పూలే పురస్కారాన్ని అందజేస్తుంది. మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని మద్దుకూరు ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్న సుశీల సావిత్రిబాయి పూలే 2025 అవార్డుకు రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యారు. శుక్రవారం రవీంద్రభారతంలో జరిగిన కార్యక్రమంలో ఆమెకు షీల్డ్ ను ప్రశంసా పాత్రను అందజేశారు. ఈ సందర్భంగా సుశీలను మండలంలోని అధికారులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, అభినందించారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవాలని ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం ఆమె జయంతిని పురస్కరించుకొని పలు ప్రభుత్వ కార్యాలయాలు, గురుకులాలలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కొప్పుల మధుసూదన్ రావు, మహాత్మ జ్యోతిబాపూలే డిగ్రీ కళాశాలలో మహిళా అధ్యాపకులు, విద్యార్థులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురుకులంలో మహిళా అధ్యాపకులను శాలువాతో ఉపాధ్యాయులు సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతీయ సమాజంలో గొప్ప మార్పులకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని, మహిళా విద్యకు ప్రాధాన్యం కల్పించారని, అణిచివేతకు గురైన వర్గాలకు న్యాయం అందించేందుకు జీవితాన్ని అర్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, గురుకులాల సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన వేగంతో పూర్తి చేయాలి

### అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ

### దత్తత గ్రామాన్ని సందర్శించిన శాసనసభ్యులు





**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్) –** దత్తత తీసుకున్న గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన వేగంతో పూర్తి చేయాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. శుక్రవారం శాసనసభ్యులు దత్తత గ్రామమైన చంద్రుగొండ మండలం మహమ్మద్ నగర్ గ్రామాన్ని ఆయన సందర్శించారు. ముందుగా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన వేగంతో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం తిప్పనపల్లి గ్రామంలో శుభసాయంత్రం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి గ్రామస్తుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, మండల సీనియర్ నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, సారేపల్లి శేఖర్, కిరణ్ రెడ్డి, సయ్యద్ రసూల్, మాజీ ఎంపీటీసీ లంక విజయలక్ష్మి, ఎస్డి రసూల్, ఎం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూనంనేనికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు , సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా లకు రాష్ట్ర మైనారిటీ నాయకులు ఉర్దూఘర్ అధ్యక్షులు నయీమ్ ఖురేషి, ఇక్బాల్ ఖురేషి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నేరెళ్ల రమేష్, ఎండి అమీర్ ఖాద్రి, ఎం ఏ రజాక్, జల్లేపల్లి కాశీ విశ్వనాథం , మంచి కంటి వెంకయ్య, ఎండి అన్వర్, సిపిఐ పట్టణ నాయకులు ఏఐటియుసి జిల్లా ఆటో యూనియన్ సహాయ కార్యదర్శి ఎండి బాబు జాని ఖాన్, ఎండి జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు బిగ్ టీవీ ఆధ్వర్యంలో దమ్మపేటలో మెగా హెల్త్ క్యాంప్..

### కొండ పర్వ వినోద్ కుమార్..




**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** ఈనెల 5వ తేదీన బిగ్ టీవీ ఆధ్వర్యంలో, సత్తుపల్లి ఎల్విఆర్ హాస్పిటల్ సౌజన్యంతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించబడుతుందని బిగ్ టీవీ రిపోర్టర్ కొండ పర్వ వినోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న గిరిజన గ్రామాల ప్రజల కోసం బిగ్ టీవీ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఎల్విఆర్ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహిస్తున్న మెగా హెల్త్ క్యాంపుకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో బిపి షుగర్ ఆస్తమా గుండె జబ్బులు, ఈసీజీ , రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించబడతాయని అవసరమున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ నిర్వహించబడుతుందని తెలిపారు. సత్తుపల్లి ఎల్విఆర్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు వనమా లక్ష్మణ్ సాయి (ఎండి) జనరల్ వారిచే పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. ఆదివారం ఎనిమిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుందని ఈ దిశలోనే మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఎంపీడీఓ,తహాశీల్దార్ కార్యాలయాల్లో సావిత్రిబాయి పూలే జయంతి




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ దగ్గుల కరుణాకర్ రెడ్డి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. మండల తహశీల్దార్ స్వాతి బిందు తమ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలొ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి పూలే బాయ్ : ఎలిమిశెట్టి వీరన్న



**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు గా పనిచేసిన సావిత్రిబాయిపూలే ఒక గొప్ప ధైర్య శీలి అని జై భారత్ బిసి పోరాట వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలిమిశెట్టి వీరన్మ అన్న అన్నారు.విద్యద్వారా, సమాజంలో మార్పు తీసుకురావడం సాధ్యమని పూలే విశ్వాసమని, మిగతా సంస్కర్తలకి ఫులేకి ఉన్న తేడా ఏమిటంటే, ఫులే ప్రధానంగా రాజీ ఎరుగని ఆచరణ వాది అన్నారు. ఒక విషయాన్ని నమ్మిన తర్వాత వెంటనే దాన్ని ఆచరణలోకి తీసుకురావడమే ఫులే బాధ్యతగా తీసుకుంటాడన్నారు. జ్యోతిరావు పూలే బాలికల కోసం, శూద్ర, అతి శూద్రుల కోసం 1848లో పాఠశాలలు ప్రారంభించారని ఆ సంఘటన దేశంలో పెద్ద భూకంపాన్ని సృష్టించిందన్నారు.బాలికలకు పాఠాలు చెప్పేందుకు ఉపాధ్యాయినులు అవసరం కావడంతో సమాజం నుంచి విమర్శలు, దాడులు తప్ప ఎటువంటి ప్రశంస, ప్రతిఫలం లభించని పనిని, ఆశయదీక్షతో నిర్వర్తించడానికి ఎవరు సిద్ధపడతారని ప్రశ్నించుకున్నారు. జోతీరావు ఒక పని అనుకున్న తర్వాత వెనక్కి తగ్గే మనిషి కాదు కనుక భార్య సావిత్రిని ఒప్పించి, ఆమెకి చదువు నేర్పి, కార్యరంగంలోకి దించారు. భర్త ఆశయాలను అర్థం చేసుకుని, మనఃపూర్వకంగా ఇష్టపడి. వాటికి అంకితమై, యావత్ సమాజాన్ని ఎదిరించేందుకు సిద్ధమై, నిజమైన సహధర్మచారిణిగా నిలిచిన వ్యక్తి సావిత్రి బాయి ఫులే అని అన్నారు.అగ్రకుల మహిళలకే చదువుకోవడానికి అవకాశాలు లేని రోజుల్లో భారతదేశం లో మొదటి మహిళా ఉపాధ్యాయినిగా, మొదటి శూద్ర ఉపాధ్యాయినిగా అపూర్వ సాహసంతో పనిచేసి చరిత్ర సృష్టించిన సాత్రిబాయి ఫులేను ప్రతి స్త్రీ ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత విమోచన సమితి రాష్ట్ర కార్యదర్శి బనాతి మోజేష్, కింగ్ టైలర్ సింగ్ నాగేశ్వరరావు, డాక్టర్ సత్యనారాయణ, వాడపల్లి భాస్కర్, ఉదయ్ కుమార్, యాకోబ్, పోలయ్య, వెల్మాం నాగులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాలలో ఘనంగా పూలే జయంతి వేడుకలు

### ఉపాధ్యాయులను సన్మానించిన సింగరేణి ఎడ్యుకేషన్ సెక్రటరీ

### మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షణీయం

### సింగరేణి ఎడ్యుకేషన్ సెక్రటరీ శ్రీనివాస్





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు సింగరేణి పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి ఎడ్యుకేషన్ సెక్రటరీ గుండా శ్రీనివాస్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినంగా ప్రకటించడం హర్షణీయమన్నారు. మహిళా ఉపాధ్యాయులు హెడ్ మిస్ట్రెస్ సాయి సుజాత ని, సీనియర్ టీచర్స్ ఇ.జయమ్మని, ఎన్.శివరాణి, కాంట్రాక్ట్ హిందీ టీచర్ సాబెరాని శాలువాతో సత్కరించారు.సావిత్రి బాయి పూలే ని స్మరించుకుంటూ పలువురు ఉపాధ్యాయులు తమదైన శైలిలో సావిత్రి బాయి పూలే జీవితాన్ని విధ్యార్ధులకి అర్ధమయ్యేలా వివరించారు.పూలేని మార్గదర్శకంగా తీసుకుని అందరూ ముందుకు వెళ్ళాలని, స్మరించుకుంటే సరిపోదు ఆచరణలో సాధ్యపర్చుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమములో జాయింట్ సెక్రటరీ, ఎడ్యుకేషన్ , కరెస్పాడెంట్, సింగరేణీ స్కూల్ కె. సునిల్ కుమార్, స్కూల్ హెడ్ మిస్ట్రెస్ ఎ. సాయి సుజాత , సీనియర్ టీ.జిఏ డి.ఫూల్ సింగ్, ఉపాద్యాయ సిబ్బంది ,పాల్గొన్నారు.

# నేటి మానవాళికి ఆయుర్వేదమే శ్రీరామరక్ష

### ప్రతి మనిషిలో శరీరంలో 20 శాతం పర్టి సైడ్స్ అవశేషాలు

### ఐఎంసి ప్రతినిధి గుర్రం రాజేష్



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** మారుతున్న కాలానుగుణంగా ప్రతి ఒక్కరికి ఆయుర్వేదమే శ్రీరామరక్షగా నిలుస్తుందని ఐ ఎం సి ప్రతినిధి గుర్రం రాజేష్ పేర్కొన్నారు. శుక్రవారం నాడు ఇక్కడకు సమీపంలోని రొంపేడు రహదారి పక్కన ఉన్న మామిడి తోటలో ఏర్పాటుచేసిన ఆయుర్వేదం పై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మనం తినే ప్రతి ఆహారం పెస్టిసైడ్స్ ఉపయోగించి పండించినవేనని, దానికి సంబంధించిన అవశేషాలు ప్రతి మనిషిలో 20 శాతం పేర్కొని ఉంటాయని, వాటన్నింటినీ శరీరం నుండి క్లీన్ చేయాలంటే ఐఎంసి రూపొందించిన ఉత్పత్తులను వాడాలని ఆయన స్పష్టం చేశారు.ఆయుర్వేదంతో ప్రజలకు ఉపయోగపడే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని, సంస్థ ద్వారా సుమారుగా 150 రోగాలతో బాధపడుతున్న వారికి ఉపయోగపడే ఆయుర్వేద వైద్యం అందించడం జరుగుతుందన్నారు. మనం నిత్యం ఉదయం లేచినప్పటి నుండి రాత్రి పడుకునే వరకు వినియోగించే ప్రతి ఒక్క వస్తువు పూర్తిగా కెమికల్స్ తో కలుషితమైందని, వాటిని వినియోగించడం వల్ల అనేక రోగాల బారిన పడే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఐఎంసి ప్రొడక్ట్స్ ను వాడి, ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు.అనంతరం ఆరోగ్య సమస్యలపై ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, నాయకులు మండల రాము, మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, కాకటి భార్గవ్, శివ, రాంచందర్, ఐయంసి సభ్యులు కళ్లెపల్లి రవి, సరికొండ. ప్రసాద్, మాటేటి. మధు, అబ్బురి డానియల్, తాడూరి శేఖర్, బత్తుల రాధాకృష్ణ, గౌరిశెట్టి విజ్ఞాన్, చాంద్ పాషా, కిరణ్ కుమార్, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో పీఆర్టియు నూతన సంవత్సర క్యాలెండర్ ను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి, ఉపాధ్యాయుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు డివి, రవి, జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్, మండల విద్యాశాఖ అధికారి జగన్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోతిలాల్, రమేష్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయనిర్మల, మండల అభివృద్ధి అధికారి రవీంద్రరావు, ఎంపీ ఓ గాంధీ, మండల ఉపాధ్యక్షులు బాబా షఫీ ఉద్దీన్, మండల కార్యదర్శి బాలాజీ, గౌరవ అధ్యక్షులు రమణ, పీజీహెచ్ఎం రామ్ చందర్ సింగ్, నాయకులు సీతారామయ్య, రాందాస్, హాథిరాం, వెంకటరామయ్య, కోటేశ్వరరావు, చందూలాల్, బలరాం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లెనపాడు పాఠశాలకు టై బెల్ట్స్ పంపిణీ

## -: పర్పుల్ డిఎన్ఏ సొసైటీ



వైరాసూర్యమేజర్ న్యూస్ః

విద్యార్థుల్లో క్రమశిక్షణకు పట్టుదలకు ఏకాగ్రతకు ఐకమత్యానికి నిదర్శనంగా 8000 రూపాయలు విలువచేసే టై , బెల్ట్స్ తెలియజేస్తాయని పర్పుల్ డిఎన్ఏ సొసైటీ కోఆర్డినేటర్ పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. వైరా మండలంలోని గొల్లెనపాడు ప్రాథమికోన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలో పనిచేస్తున్న బండారు సరిత అభ్యర్థన మేరకు వీటిని అందజేస్తున్నామని ప్రభుత్వ పాఠశాల లో నిరుపేదలైన బలహీన వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటున్నారని వారికి వివిధ రకాల సహాయాన్ని అందించాలని ఉద్దేశంతో పర్పుల్ డిఎన్ఏ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాసరావు సహకారంతో వీటిని అందజేస్తున్నామని ఆయన అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మారుమూల గ్రామమైన గొల్లెనపాడు పాఠశాలకు సహాయం అందించిన పర్పుల్ డిఎన్ఏ సొసైటీ బాధ్యులు చౌడవరపు బద్రీనాథ్, కవిత రాణి, మిట్టపల్లి భాస్కర్ తదితరులను అభినందించినారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఉపేంద్రరావు, మిట్టపల్లి భాస్కర్ కట్ల సురేష్ ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాములమ్మ, ప్రధానోపాధ్యాయులు పి. వెంకటేశ్వర్లు, జి రామకృష్ణ, ఆర్ సాంబచారి ,సిహెచ్ తిరుమలయ్య, బండారు సరిత, ఊటుకూరు శైలజ, మల్లెంపాటి చంద్రశేఖర్ నరేష్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొనినారు.

# ఘనంగా డాక్టర్ మట్టా దయానంద్ పుట్టినరోజు వేడుకలు..

## - ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు.







సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

సత్తుపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం వారు డాక్టర్ మట్టా దయానంద్ పుట్టినరోజు కానుకగా పలు సేవా కార్యక్రమాల్ని నిర్వహించాలని ఆలోచించి నిరుపేదలైన ఫుట్ పాత్ మరియు చిన్న వ్యాపారస్తులకు 20 మందికి ఛార్జింగ్ బ్యాటరీ లైట్లు, 5 గురు దివ్యంగులకు ట్రై సైకిల్ లు, 5 గురికి తోపుడు బండ్లు 12 మందికి గొడుగులు , 2 భీరువాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ , సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా వారికి అందజేశారు.డాక్టర్ మట్ట దంపతులు మాట్లాడుతూ పుట్టినరోజు నాడు గొప్ప సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినరు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం మండలం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ , పట్టణ అధ్యక్షులు శ్రీధర్ , చల్లగుల్ల నరసింహారావు, బీసీ సంఘం అధ్యక్షులు నారవరపు శ్రీనివాసరావు, దూదిపాల రాంబాబు, శివకుమార్,ఆర్యవైశ్య సంఘం నాయకులు,కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లెనపాడు పాఠశాలకు టై బెల్ట్స్ పంపిణీ: పర్పుల్ డిఎన్ఏ సొసైటీ



వైరాసూర్యమేజర్ న్యూస్ః-

విద్యార్థుల్లో క్రమశిక్షణకు పట్టుదలకు ఏకాగ్రతకు ఐకమత్యానికి నిదర్శనంగా 8000 రూపాయలు విలువచేసే టై , బెల్ట్స్ తెలియజేస్తాయని పర్పుల్ డిఎన్ఏ సొసైటీ కోఆర్డినేటర్ పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. వైరా మండలంలోని గొల్లెనపాడు ప్రాథమికోన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలో పనిచేస్తున్న బండారు సరిత అభ్యర్థన మేరకు వీటిని అందజేస్తున్నామని ప్రభుత్వ పాఠశాల లో నిరుపేదలైన బలహీన వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటున్నారని వారికి వివిధ రకాల సహాయాన్ని అందించాలని ఉద్దేశంతో పర్పుల్ డిఎన్ఏ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాసరావు సహకారంతో వీటిని అందజేస్తున్నామని ఆయన అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వెంకటేశ్వర్లు మాటాడుతూ మారుమూల గ్రామమైన గొల్లెనపాడు పాఠశాలకు సహాయం అందించిన పర్పుల్ డిఎన్ఏ సొసైటీ బాధ్యులు చౌడవరపు బద్రీనాథ్, కవిత రాణి, మిట్టపల్లి భాస్కర్ తదితరులను అభినందించినారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఉపేంద్రరావు, మిట్టపల్లి భాస్కర్ కట్ల సురేష్ ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాములమ్మ, ప్రధానోపాధ్యాయులు పి. వెంకటేశ్వర్లు, జి రామకృష్ణ, ఆర్ సాంబచారి ,సిహెచ్ తిరుమలయ్య, బండారు సరిత, ఊటుకూరు శైలజ, మల్లెంపాటి చంద్రశేఖర్ నరేష్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొనినారు.

# భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు శ్రీమతి సావిత్రిబాయి పూలే

## - సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



స్థానిక సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు కళాశాల మహిళాసాధికారత సంస్థ, కళాశాల యన్ యస్ యస్ విభాగం వారి సంయుక్తాద్వార్యంలో ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరం జనవరి-3 తేదీన ఆమె పుట్టినరోజును పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వ నిర్ణయం మేరకు సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా టీచర్స్ డేగా నిర్వహించినట్లు చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి. శేషారత్నకుమారి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు,సామాజిక సంస్కర్త మరియు కవయిత్రి మరియు మహిళా స్ఫూర్తి ప్రదాత అని తెలియజేశారు. మహారాష్ట్రలో తన భర్త జ్యోతిబాఫూలే తో కలిసి భారతదేశంలో మహిళల హక్కులను మెరుగుపరచడంలో ఆమె కీలక పాత్ర పోషించింది. ఆమెను భారతదేశ స్త్రీవాద ఉద్యమ మార్గదర్శకురాలిగా భావిస్తారు. ఆమె మరియు ఆమె భర్త భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. పూణేలోని మహిళల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించి వారి విద్యాభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఈసందర్భంగా శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు అందరికీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల మహిళా ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు. ఈ సందర్భముగా జరిగిన కార్య్ర కమంలో కళాశాల సెక్రటరీ& కరెస్పాండంట్ దాసరి.ప్ర భాకర్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి.శేషారత్నకుమారి , కళాశాల మహిళా ఉపాధ్యాయులు, అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు,విద్యార్థినీ,విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఊరు వాడ పుట్టినరోజు సంబరాలు

## - విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేత.





సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం నాడు గౌర్లమరి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ ని కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్తూరు గ్రామంలోని గవర్నమెంట్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు 10 వేల రూపాయల విలువ గల 45 మంది విద్యార్థులకు ప్రతి ఒక్కొక్కరికి 4 నోట్ బుక్స్ ను ఇచ్చి పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్నం భోజనం వంట కొరకు ఒక గ్యాస్ బండ గ్యాస్ స్టవ్ ను అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల నాయకులు చల్లగుల్ల నరసింహారావు ,గ్రామ పెద్దలు , గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు. పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాల ఎంపిక తోనే అధిక దిగుబడులు

## -బిటేకులతండలో లకావత్ బావుసింగ్ మిరప తోటలో క్షేత్ర ప్రదర్శన



కామేపల్లిసూర్య మేజర్ న్యూస్

ప్రతి రైతు నాణ్య మైన విత్తనాలను ఎంపిక చేసుకో వడం ద్వారా అధిక దిగబడులు సాధించవచ్చని యూఎస్ అగ్రి కంపెనీ టి ఎస్ ఎం డి. సుబ్బరాజు అన్నారు. మండల పరిధిలోని టేకులతండ గ్రామంలో లకావత్ బావ్ సింగ్ యూఎస్ అగ్రి కంపెనీకి చెందిన ఎస్ డబ్ల్యూ 413, ఎస్ డబ్ల్యూ 434 మిరుపు విత్తనం వాడటం వల్ల అధిక దిగుబడి రావడంతో శుక్రవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులకు క్షేత్రప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి రైతు పంట సాగు చేసే ముందు విత్తనాల ఎంపికను అప్రమత్తంగా పరిశీలించి ఎంపిక చేసుకోవాలని అన్నారు. విత్తనం నాణ్యమైన విత్తనం అయితే పంట దిగుబడి అధికంగా వస్తుందని అన్నారు. యూఎస్ కంపెనీ విత్తనాలు వాడకం వల్ల అధిక దిగుబడితోపాటు పంట బరువు నాణ్యత ఉంటుందన్నారు. వాతావరణంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా పంట తట్టుకొని రైతుకు అధిక దిగుబడిని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు కొమ్మినేని నవీన్ కుమార్, రవీందర్, డిస్ట్రిబ్యూటర్ బాలబోయిన వేలాద్రి, రైతులు భూక్యానంద, బాబూలాల్, లకావత్ సురేష్, లక్ష్మణ్ , రాందాస్,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం.. ప్రమాదాలు నివారిద్దాం...

## - ఎంవిఐ రాజశేఖర్.



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదలను నివారిద్దామని ఎంవిఐ రాజశేఖర్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్ భద్రత మాసోత్సవాల సందర్భంగా పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామం తెలంగాణ సరిహద్దు ఆర్టిఏ చెకపోస్ట్ లో శుక్రవారం డ్రైవర్లకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను విధిగా పాటించి క్షేమంగా ఇల్లు చేరాలని మీ కోసం ఒక కుటుంబం ఎదురుచూస్తుందని గుర్తుంచుకోవాలని అన్నారు. మీరు జాగ్రత్తగా ఉంటే ఎదుటి వారి ప్రాణం కూడా క్షేమంగా ఉంటుందని డ్రైవర్లకు సూచించారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణం చేయరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెకపోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న 13 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించిన ముదిగొండ ఇన్స్‌పెక్టర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** పోగొట్టుకున్న 13 మొబైల్ ఫోన్లను (CEIR) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించి నట్లు ముదిగొండ ఇన్స్‌పెక్టర్ మురళీ తెలిపారు.బాధితులు పోగొట్టుకున్న/చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను CEIR పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన సైబర్ సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో ముదిగొండ పోలీస్ స్టేషన్ లోయజమానులకు ఇన్స్‌పెక్టర్ చేతుల మీదుగా అప్పగించారు.ఈ సందర్భంగా ముదిగొండ ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ...సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు రెండు లక్షల విలువ గల 13 ఫోన్లను బ్లాక్ చేసి,వాటిని ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు.ఒక్కొక్క మొబైల్ ఫోన్ లక్ష యాభై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసు కోవాలన్న.. నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం సంతరించుకుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న /చోరికి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు. సెల్ ఫోన్ల రికవరీ లో కీలకంగా వ్యవహరించిన ఎస్సై నరేష్, కానిస్టేబుల్ శ్రీను,కోటేశ్వరరావు సిఐ అభినందించారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:** ఏన్కూరు లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలు వేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త రచయిత ,శ్రీమతి సావిత్రిబాయి పూలే అని అన్నారు. కోట్లాది పేద ప్రజల జీవితాలలో వెలుగు నింపిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పండుగ వాతావరణం లో నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. విద్యార్థులకు పూలే ప్రాముఖ్యతను, విశిష్టతను ,ఆమె ఆదర్శాలను, మహిళా విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవ సందర్భంగా మహిళా దినోత్సవం నిర్వహించి ఉపాధ్యాయ మహిళలకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాధ, కస్తూరి ,వర్జిన్య, సులోచన, కృష్ణవేణి, రాఘవరావు ,పుల్లయ్య, చంద్రప్రకాష్, రాంబాబు, నరసింహారావు, భీమ్ సింగ్ ,హతి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే :సావిత్రిబాయి పూలే



**వైరాసూర్యమేజర్ న్యూస్::-** వైరా మండలం విప్పలమడక గ్రామంలో జరిగింది. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఐద్వా మండల అధ్యక్షురాలు బాణాల వెంకటరావమ్మ పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడిన మహిళ సావిత్రిబాయి పూలే అని అన్నారు. స్త్రీ విద్య ప్రాముఖ్యతను గుర్తించి మొదట పాఠశాలను ప్రారంభి శ్రీ జాతికే ఆదర్శంగా నిలిచారని అన్నారు మహిళల హక్కుల సాధనకై పాడిన దీశాలి అన్నారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ఆమె అన్నారు. అప్పుడే మహిళల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అద్వా కార్యదర్శి ముత్తమాల జోత్న్న,, మల్కాపురం కళావతి, గరిడేపల్లి కావేరి, గరిడేపల్లి రాంబాయి, గరిడేపల్లి కుమారి, గరిడేపల్లి మాధవి, గరిడేపల్లి అలివేలు,, ఈలపోలు తులసమ్మ, ఈలపూలు దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు: పోలీస్ కమిషనర్

**-కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు**



ఖమ్మం (సూర్య బ్యూరో): సంక్రాంతి పండుగ రానున్న నేపథ్యంలో కోడి పందాలను నివారించే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఈరోజు పోలీస్ అధికారులతో కోడిపందేల నిర్వహించకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ లో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా కోడిపందేలను నియంత్రించేందుకు డివిజన్, మండల, గ్రామస్థాయిలో టీమ్లను ఏర్పాటు చేసి నిలువరించేలా పకడ్బంధీగా ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో కోడిపందేలు, జూదం జరుగుతున్నాయని సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా కోడిపందేలు, జూదం నిర్వహణకు తోటలు, భూములు, గెస్ట్ హౌస్ లు ఇచ్చి ప్రోత్సహించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. బెట్టింగ్, పేకాట శిబిరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేయాలన్నారు. గత సంవత్సరంలో కోడిపందేలు నిర్వహించిన వారిని, కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. కోడిపందేల నిర్వహణ నిషేధంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

**చైనీస్ మాంజా అమ్మకం లేదా నిల్వపై కఠిన చర్యలు**

**చైనీస్ మాంజా వినియోగం, అమ్మకం లేదా నిల్వపై కఠిన చర్యలు**

తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. మానవ ప్రాణాలకు, పక్షులు, జంతువులకు హాని కలిగించే నిషేధిత చైనా మాంజపై ఎస్ హెచ్ వో లందరూ సీరియస్ గా దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖమ్మం కమిషనరేట్ లో షాపుల్లో నాన్ బయో డీగ్రేడబుల్, సింథటిక్ ఉత్పత్తులతో తయారు చేసిన నిషేధిత చైనీస్ మాంజాను కలిగి ఉన్న అమ్ముతున్న దుకాణాలపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ప్రధానంగా మాంజా కొనుగోలు చేసే కస్టమర్లు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాంపౌండ్ వాల్స్ లేదా రెయిలింగ్ ఉన్న భవనాల నుంచి గాలిపటాలు ఎగురవేయాలని అధికారులు ప్రజలను కోరారు. మానవ ప్రాణాలకు, పక్షులకు, జంతువులకు హాని కలిగించకుండా ఉండటానికి చైనీస్ మాంజాను కొనుగోలు చేయవద్దని సూచించారు. స్థానిక పోలీసులతో పాటు టాస్క్ ఫోర్స్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు.....

**-రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**-డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను వెంటనే ఎంపిక చేయాలి**

**-డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించిన మంత్రి పొంగులేటి**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** సంక్రాంతి లోపు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం ఖమ్మం అర్బన్ మండలంలోని మల్లెమడుగులో 84, కూసుమంచి మండలం దుబ్బ తండ (ఎర్రగడ్డ తండ)లో 29, నేలకొండపల్లి మండలం ఆచర్లగూడెంలో 18, మొత్తం 131 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, వీటిని పేదలలో నిరుపేదలను ఎంపిక చేసి వారికి పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. పాలేరు అసెంబ్లీ పరిధిలో 209 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వివిధ దశలలో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ ఇండ్లకు కూడా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి ఆ ఇండ్లు వారికి కేటాయించాలని, మిగిలిన పనులు చేసేందుకు ప్రణాళికలు, అవసరమైన నిధుల నివేదిక తయారు చేయాలని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాకపోతే ఎవరూ బాధపడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని సందేశం బలంగా వెళ్లాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# వేధింపుల కేసులో నిందితుడిని రిమాండ్కు తరలింపు



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** వేధింపుల కేసులో నిందితుడుపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన ఇది. ఎస్ఐ రఫీ తెలిపిన వివరాల ప్రకారం.భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన యాకూబ్ పాషా, షేక్ జుబేదా లు 14 సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నారు. నాలుగు సంవత్సరాలు సాఫీగా సాగింది. వీరికి ఒక కుమార్తె ఒక కుమారుడు ఉన్నారు. పెళ్లయిన నాలుగు సంవత్సరాలకు వీరిద్దరి మధ్య తరచూ గొడవలు వస్తూ విడిపోయి విడాకులు తీసుకున్నారు. జుబేదా గత కొంతకాలంగా ఏనుకూరులో టైలరింగ్ నడుపుకుంటూ జీవనం సాగిస్తుంది. తన భర్త నాకు పాషా అప్పుడప్పుడు వస్తు తనకు డబ్బులు కావాలంటూ వేధిస్తు మరొకరితో సంబంధం పెట్టుకున్నావంటూ అనుమానస్తుండేవాడు. కక్ష సాధింపుల్లో ఇదే తరహాలో జనవరి ఒకటో తేదీన జుబేదా టైలరింగ్ షాప్ దగ్గరకు వచ్చి అక్రమ సంబంధం పెట్టుకున్న అంటూ కోపంతో యాకూబ్ పాషా జుబేదా తలపై కర్రతో తలపై కొట్టడంతో తీవ్ర గాయం కావడంతో పోలీసులకు సమాచారం అందించింది. దీంతో ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు.

సూర్య
www.suryaa.com
శనివారం 04 జనవరి 2025

# భారతీయ జనతా పార్టీని గ్రామస్థాయిలో పటిష్టంగా విస్తరింప చేయాలి

**-రాబోయే స్థానిక సంస్థల్లో బిజెపి సత్తా చాటాలి**

**-బిజెపి కార్య శాల సమావేశంలో ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ సౌత్ ఇండియా మాజీ చైర్మన్ పేరాల శేఖర్**





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
భారతీయ జనతా పార్టీ సంఘటన కార్యశాల సమావేశం (ముఖ్య నాయకుల సమావేశం) బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన ఖమ్మం నగరంలోని శ్రీశ్రీ హెూటల్ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ సౌత్ ఇండియా మాజీ చైర్మన్ పేరాల శేఖర్ హాజరై మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీని గ్రామ గ్రామానికి విస్తరింప చేయాల్సి నటువంటి అవసరం ఉందని, ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధిలో దూసుకుపోతు న్నదని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి అనేక హామీలను ఇచ్చి నేటి వరకు వాటిని అమలు చేయలేక పోయిందని రైతు భరోసా పేరుతో డిసెంబర్ నెల ఆఖరి లోపే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ నేటి వరకు విధివిధానాల పేరుతో కాలయాపన చేస్తుందని విమర్శించారు. రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు చెల్లిస్తామని చెప్పి హామీ ఇచ్చి నేటి వరకు అమలు చేయలేదని అన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్ద ఎత్తున పోటీ చేసి విజయం సాధించాలని ఆ దిశగా నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారుబిజెపి రాష్ట్ర కార్యదర్శి పొనుగంటి పాపారావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు నాయకులకు అభినం దనలు తెలియజేశారు, త్వరలోనే పార్టీకి నూతన మండల అధ్యక్షులు నియమిస్తామని పార్టీలో అందరికీ సమచిత స్థానం ఉంటుందని కేంద్ర ప్రభుత్వ పరిధిలోని నామినేటెడ్ పోస్టులను కార్యకర్తలకు ఇచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, ఖమ్మం పార్లమెంటుకు పోటీ చేసిన పెద్దలు తాండ్ర వినోద రావు , రాష్ట్ర నాయకులు శ్రీ గంటేల విద్యాసాగర్ , మాజీ జిల్లా అధ్యక్షులు సన్నె ఉదయ ప్రతాప్, బిజెపి ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుగ్గల వెంకట గుప్తా, క్రియాశీల సభ్యత్వ ప్రముఖ్ వక్కలంక సుబ్రహ్మణ్యం , ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంగల సత్యనారాయణ, ఈ.వి.రమేష్, తక్కలపల్లి నరేంద్రరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ శీలం పాపారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరుమళ్ళపల్లి విజయరాజు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయ్ జన్మదిన వేడుకలు

**-దయానంద్ జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరం, -విద్యార్థులకు రగ్గుల పంపిణీ**



**కల్లూరు జనవరి(సూర్య న్యూస్):**
కల్లూరు పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం సావిత్రిబాయి పూలే జన్మదినమును పురస్కరించుకొని, మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి,మండల విద్యాశాఖ అధికారి నివేదిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినం పురస్కరించుకొని మహిళా దినోత్సవం ఏర్పాటు చేయటం అభినందనీయమని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళా ఉపాధ్యాయులుగా మేము సంతోషంగా ఉన్నామని రెట్టింపు ఉత్సాహంతో పనిచేయటానికి సంసిద్ధ కలిగి ఉన్నామని అన్నారు. అత్యంత శ్రద్ధతో పాఠాలు విని అంచలంచలుగా మీ భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు అమ్మానాన్నలతో పాటు మీ గురువుల సహకారం ఎప్పుడూ ఉంటాయని అన్నారు. చేసే పని చిత్తశుద్ధితో చేయాలని సావిత్రిబాయి పూలే ఒక సంఘసంస్కర్తగా ఆదర్శప్రాయంగా నిలిచారని కొనియాడారు. మహారాష్ట్రలో జన్మించిన ఆమె దేశమంతా స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. బాల్య వివాహం చేసుకొని తన భర్తను గురువుగా చేసుకుని అక్షరాభ్యాసం నేర్చుకుని ఆ రోజుల్లోనే ఉపాధ్యాయ శిక్షణ తీసుకున్న ఏకైక మహిళ సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. 52 బాలిక పాఠశాలలు స్థాపించి ఒక సాంఘిక సంస్కర్తగా గొప్ప వ్యక్తిత్వం ఆమెది అన్నారు. పేద బాలికలు,వెనుకబడిన వర్గాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారి కోసం కష్టపడి దేశంలోనే ఆదర్శవంతంగా నిలిచారని ఆమెను ఆదర్శంగా తీసుకొని ఈనాడు ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవ ప్రకటించడం సంతోష మన్నారు. అనంతరం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదినమును పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు, పాఠశాలలో ఉన్న పేద పిల్లలకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్,సేవాదళ్ అధ్యక్షులు పాపబత్తిని నగేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, భాగం ప్రభాకర్,తక్కెళ్లపాటి దుర్గాప్రసాద్, మాజీ సర్పంచ్ మోహన్ నాయక్,గుగులోత్ ప్రసాద్,మట్ట రామకృష్ణ,భూక్య శివకుమార్,నోటి కృష్ణారెడ్డి,బైర్ల కాంతారావు,తోట సుబ్బారావు, దామాల సురేష్ బాబు, లోకేష్, యాసా శ్రీకాంత్,బత్తుల రాము, రేపాకుల రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తరితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో అమ్మ పేరు మీద ఒక మొక్క నాటే కార్యక్రమం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి భూక్యా ప్రవీణ్ సింగ్ ఆదేశాల మేరకు, అకౌంట్స్ అండ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కమరతపు భానుచందర్ సహకారంతో ఎక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమం లో భాగం గా రఘునాధపాలెం గల సత్తుపల్లి నేలకొండపల్లి కి చెందిన కళాశాల లో మొక్కలు నాటించడం ఎస్సె రైటింగ్, పెడ్జ్ టేకింగ్, అవేర్నెస్, ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇందుకు సహకరించినందుకు కళాశాల ప్రిన్సిపాల్ అనిత, శిరీష, కళాశాలల యాజమాన్యానికి నెహ్రూ యువ కేంద్ర వారు కృతజ్ఞతలు తెలియజేశారు.



## సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయుల దినోత్సవం

**-రాష్ట్ర ప్రభుత్వ గొప్ప నిర్ణయం.**

**-యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
సావిత్రి భాయి పూలే జయంతి సందర్భ ంగా మహిళ ఉపాధ్యాయుల దినోత్స వంగా ప్రకటిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీస్కున్న ఈ నిర్ణయం అన్ని వర్గాల ప్రజలు స్వాగతించాల్సిన విషయం అన్నారు. సావిత్రి బాయి పూలే మహిళలను అక్షరాస్యులను చేయడానికి ఎంతో శ్రమించారని ఆమె త్యాగాన్ని, కృషిని గుర్తించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. గత ప్రభుత్వాలకు ఇలాంటి మంచి ఆలోచనలు రాలేదని కేవలం కుటుంబ స్వార్థం కోసం మాత్రమే పని చేశాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసి, బడుగు, బలహీన వర్గాలు కోసం వారి గుర్తింపు కోసం పని చేస్తుందని చెప్పడానికి ఇదే గొప్ప ఉదాహరణ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, మహిళ టీచర్లు సావిత్రి భాయి జయంతిని, మహిళ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని మహిళలను విద్యావంతులను చేయడానికి సావిత్రిబా యి పూలె ఎంతో శ్రమించారని, ఆమె త్యాగానికి, కృషికి గుర్తింపుగా వ్యాప్తంగా మహిళా టీచర్లు సావిత్రి భాయి జయంతిని మహిళా ఉపా ధ్యాయ దినోత్సవంగా. ప్రకటించడం ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం.

## యాదవులకు జనాభా ప్రాతిపదికగా చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించాలి

**- అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వక్తల డిమాండ్**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
బీసీ కులాలలో అధిక జనాభా గలిగిన యాదవులను పార్టీలు, ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుని, గద్దెనెక్కిన తర్వాత యాదవులకు పదవులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఈ విషయాన్ని సహించేది లేదని, భవిష్యత్తులో ఇదేవిధంగా నిర్లక్ష్యం చేస్తే ప్రతిఘటన తప్పదని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శి రమేష్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ యాదవ్ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పార్టీలను ఉద్దేశించి హెచ్చరించారు. హైదరాబాద్ శుభం కన్వెన్షన్ హాల్ లో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. తెలంగాణ జనాభాలో దాదాపు 20 శాతం ఉన్న యాదవులకు చట్ట సభలలో రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులలో, జిల్లాస్థాయి పదవులలో గాని నేటి ప్రభుత్వం అవకాశం కల్పించడం లేదని, గత ప్రభుత్వంలోనే కనీసం గుడ్డిలో మెల్లగా అన్నట్లు అవకాశాలు వచ్చాయని, ఈనాటి అధికారపార్టీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని, ఇదే విధంగా కొనసాగితే రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో తమ సత్తా చూపక తప్పదని, గొర్రెలకు బదులు నగదు పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని, 50 సంవత్సరాలు నిండిన గొర్రెల పెంపకం దారులకు ఆసరా పెన్షన్ కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన వారికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యవర్గ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ 2025 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో చింతల రవీందర్ యాదవ్, ఈశ్వరమ్మ, మహబూబ్ నగర్ నుండి శ్రీనివాస్ యాదవ్, మేకల రాజేందర్, బొంతు శ్రీదేవి యాదవ్, గొర్ల యశ్వంత్, బమ్మిడి శ్రీనివాస్ పోచబోయిన శ్రీహరి, మైల్ కోల్ మహేందర్, శేఖర్ యాదవ్, యడ్ల హరిబాబు, తోడేటి లింగరాజు, పల్లెబోయిన శ్రీనివాస్ వేల్పుల రవికుమార్, మేకల మల్లికార్జునరావు జిల్లాల నుండి యాదవ మహాసభ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే గొప్ప దార్శనికురాలు



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

సావిత్రిబాయి పూలే చదువుల తల్లి గా , కీర్తి ప్రతిష్టలు ఆర్జించి ,మహిళా అభ్యుదయానికి , ఆర్థిక స్వవలంబనకు వారి సాధికారతకు చదువు ఆవశ్యకతను గుర్తించి , అందుకు జీవితాంతం పాటుపడిన దార్శనికరాలు సావిత్రిబాయి పూలే అని పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం స్థానిక వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయం ఆవరణలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా హాజరై ప్రసంగించారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. ఫాతిమా షేక్ , రమాబాయి , చాకలి ఐలమ్మ వంటి వీరవనితలు కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రవంలో విద్యా సంస్థల అధినేత ఆర్జెసి కృష్ణ , ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్. స్వర్ణకుమారి ,మాజీ డిఎం అండ్ హెచ్ఓ బి. వెంకటేశ్వర్లు , రిటైర్ లెక్చరర్ కృష్ణయ్య , ఐ కె పి సిసి అనురాధ , గౌరవ సలహాదారులు బిపి. నాయక్ లు మాట్లాడారు. మహిళలు బయటకు రాని ఆనాటి పరిస్థితుల నేపథ్యంలో తన భర్త పూలే తో కలిసి స్త్రీ విద్య కోసం తన జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి పూలే దార్శనికత తోనే నేడు పలువురు మహిళలు అనేక రంగాలలో విస్తరించుకొని , మరిన్ని రంగాలలో దూసుకు వెళ్తున్నారని ప్రశంసించారు. చిన్న వయసులోనే వివాహం చేసుకున్నప్పటికీ చదువు ఆవశ్యకతను గుర్తించి , అను చదువుకోవటమే కాకుండా మహిళలు కూడా చదువు అవసరాన్ని గుర్తించి , అందుకు నిరంతరం పాటుపడుతూ పూర్తిగా తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. పలు మహిళా సంఘాలు , మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని మహిళల అభ్యున్నతికి , అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి వీర నారీమణుల ఆశయ సాధనకు కృషి చేయడం పట్ల అభినందనలు ప్రకటించారు. రిటైర్డ్ లెక్చరర్ రమేష్ బాబు ,సమితి గౌరవ సలహాదారులు బానోతు తారా దేవి , రిటైర్డ్ హెడ్మాస్టర్ పెద్దపాక నాగభూషణం,మరో గౌరవ సలహాదారుడు తెల్లకుల శ్రీనివాస్ లు ప్రసంగించగా వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి , సమితి నాయకులు, కార్యకర్తలు జ్యోతి, స్పందన , ప్రమీల, కవిత, భవాని, త్రివేణి, ఝాన్సీ, విజయ, వినీల ,శ్రీదేవి, నాగేంద్ర, కల్పన, సుభద్ర, జాన్ బీ , సృజన, లక్ష్మీ లతో పాటు ప్రత్యేక అతిథులుగా ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ ప్రజాసంకల్ ఐక్యవేదిక నాయకులు బానోతు బద్రు నాయక్ , పగిళ్లపల్లి నాగేశ్వరరావు ,భూక్య రమేష్ , ఉప్పెర శ్రీను , లాయర్ వీరన్న, రవీందర్ నాయక్ , సంజీవ రావు, రవి , వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు. సావిత్రిబాయి పూలే చదువుల తల్లి గా , కీర్తి ప్రతిష్టలు ఆర్జించి ,మహిళా అభ్యుదయానికి , ఆర్థిక స్వవలంబనకు వారి సాధికారతకు చదువు ఆవశ్యకతను గుర్తించి , అందుకు జీవితాంతం పాటుపడిన దార్శనికురాలు సావిత్రిబాయి పూలే అని పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం స్థానిక వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయం ఆవరణలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా హాజరై ప్రసంగించారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి , పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. ఫాతిమా షేక్ , రమాబాయి , చాకలి ఐలమ్మ వంటి వీరవనితలు కూడా పూలవ ాలలు వేసి , నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యా సంస్థల అధినేత ఆర్జెసి కృష్ణ , ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్. స్వర్ణకుమారి , మాజీ డిఎం అండ్ హెచ్ఓ బి. వెంకటేశ్వర్లు , రిటైర్ లెక్చరర్ కృష్ణయ్య , ఐ కె పి సిసి అనురాధ , గౌరవ సలహాదారులు బిపి. నాయక్ లు మాట్లాడారు. మహిళలు బయటకు రాని ఆనాటి పరిస్థితుల నేపథ్యంలో తన భర్త పూలే తో కలిసి స్త్రీ విద్య కోసం తన జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి పూలే దార్శనికత తోనే నేడు పలువురు మహిళలు అనేక రంగాలలో విస్తరించుకొని , మరిన్ని రంగాలలో దూసుకు వెళ్తున్నారని ప్రశంసించారు. చిన్న వయసులోనే వివాహం చేసుకున్నప్పటికీ చదువు ఆవశ్యకతను గుర్తించి , అను చదువుకోవటమే కాకుండా మహిళలు కూడా చదువు అవసరాన్ని గురి ్తించి , అందుకు నిరంతరం పాటుపడుతూ పూర్తిగా తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. పలు మహిళా సంఘాలు , మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని మహిళల అభ్యున్నతికి , అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి వీర నారీమణుల ఆశయ సాధనకు కృషి చేయడం పట్ల అభినందనలు ప్రకటించారు. రిటైర్డ్ లెక్చరర్ రమేష్ బాబు ,సమితి గౌరవ సలహాదారులు బానోతు తారా దేవి , రిటైర్డ్ హెడ్మాస్టర్ పెద్దపాక నాగభూషణం , మరో గౌరవ సలహాదారుడు తెల్లకుల శ్రీనివాస్ లు ప్రసంగించగా వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి , సమితి నాయకులు, కార్యకర్తలు జ్యోతి, స్పందన , ప్రమీల, కవిత, భవాని, త్రివేణి, ఝాన్సీ, విజయ, వినీల ,శ్రీదేవి, నాగేంద్ర, కల్పన, సుభద్ర, జాన్ బీ , సృజన, లక్ష్మీ లతో పాటు ప్రత్యేక అతిథులుగా ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ ప్రజాసంకల్ ఐక్యవేదిక నాయకులు బానోతు బద్రు నాయక్ , పగిళ్లపల్లి నాగేశ్వరరావు ,భూక్య రమేష్ , ఉప్పెర శ్రీను , లాయర్ వీరన్న, రవీందర్ నాయక్ , సంజీవరావు, రవి , వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా మండలపిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరించిన:- ఎంపీడీవో సరస్వతి

**వైరా టౌన్(సూర్య న్యూస్):-**

మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం నందు శుక్రవారం 2025 మండల పిఆర్టియు ఉపాధ్యాయ నూతన సంవత్సర క్యాలెండర్ స్టిక్కర్లను మండల ఎంపీడీవో సరస్వతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, ఎక్కువమంది పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. అనంతరంమాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు నివాళులర్పిస్తూ ఒక నిమిషం మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు డి సత్యనారాయణ, మహిళా బాధ్యులు నాగబత్తిని.స్వప్న, గృహలక్ష్మి, స్వర్ణలత, చండీ సావిత్రి, మాధురి లత, జిల్లా కార్యదర్శులు ఎన్ జాన్, కారుమంచి దయాకర్ రావు, పాటి.రామచంద్రయ్య, మండల



అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెలిశెట్టి నరసింహారావు, వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, పిఆర్టియు సీనియర్ బాధ్యులు అన్నాబత్తుల రమేష్ చంద్రశేఖర్ రెడ్డి, చిలుకురి ఐజాక్, యాకోబు బొగ్గుల శ్రీనివాసరెడ్డి, రాఘవ రావు, కిషన్, వంగ వెంకటేశ్వర్లు, శ్రీనివాసచారి, నాగరాజు ,జె సత్యనారాయణ ఆర్ వి రామకృష్ణ, నజీర్, మనోజ్, జగపతిరావు గార్లు పాల్గొన్నారు.

# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఖమ్మంలో భారీ ర్యాలీ

**-నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో అత్యద్భుతమైన మహా ప్రదర్శన తో పాటుగా ర్యాలీ నిర్వహించారు.తెలంగాణ తల్లితో, డప్పులతో, కోలాటాలతో, బతకమ్మలతో, నీటి బిందెలతో ఖమ్మం జడ్పీ సెంటర్ నుంచి మయూరి సెంటర్ వరకు, మయూరి సెంటర్ నుంచి జెడ్పీ సెంటర్ వరకు భారీ ర్యాలీగా వచ్చి అద్భుతమైన ప్రదర్శన చేసి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఖమ్మం పట్టణ ప్రజలను ఆకర్షించే విధంగా మహాద్భుతమైన ప్రదర్శన తో భారీ ర్యాలీ చేయడం జరిగింది.ఖమ్మం జడ్పీ సెంటర్ వద్ద కోలాటాలతో ,బతకమ్మలతో, డప్పులతో, నీటి బిందెలతో మహిళలు అద్భుతమైన కళా నృత్యాలు చేసి ఖమ్మం పట్టణ ప్రజలను ఆకర్షించే విధంగా సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో అద్భుతమైన ప్రదర్శన చేశారు తెలంగాణ సంస్కృతి, ఆచార సాంప్రదాయాలకు ప్రతీక బతకమ్మలు, కోలాటాలు అద్భుతంగా ప్రదర్శించి తెలంగాణ ప్రజలతో పాటు, యావత్తు భారతదేశముతో పాటు, ప్రపంచ దేశాలలో ఉన్న తెలుగు వారికి అంకితం చేస్తునామని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారుఈ కార్యక్రమంలోషేక్ చాందిభి , రాయల సంధ్య, రణబోతుల ఉమా, దిరిషాల ఉమా, మహేశ్వర పు మాధవి, సున్నం దీప్తి, దుగ్గిరాల కోటీశ్వరి, రేణుక, కల్వకుంట్ల శాంతి, సిహెచ్ నాగమణి, షేక్ సోనీ, ఊటుకూరు సింధు, నాగమణి, సుజాత, స్వరూప, వరలక్ష్మి, కవిత, రమా దేవి, సంగీత, జ్యోతి, శ్రీలక్ష్మి, రమాదేవి, సత్యవతి, రత్తమ్మ, ఈశ్వరమ్మ మొత్తం 162మంది సఖి జాతీయ మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా చదువుల సరస్వతి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**– సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి ఆదర్శం**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి ఆమె అభిమానులు ఘనంగా పూల మాలాలతో శుక్రవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ.. భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, ఆనాడే మహిళలలు చదువుకుంటే విజ్ఞానం పెరుగుతుందని పాఠశాలలు ప్రారంభించి ఎన్ని అడ్డంకులు, అవమానాలు వచ్చిన ఎదుర్కొని నిమ్న జాతి కోసం కుల మతాలకతీతంగా కృషి చేసిన సామాజిక ఉద్యమ నాయకురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా ఏకం కావాలని సామాజిక న్యాయం కోసం ఉద్యమించాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ళ అంబేద్కర్.గంటా కృష్ణ. చింతిరాల నాగభూషణం. టేకుమట్ల బాబు. కొమ్ము పూలే. పగిడిపల్లి బాబు. పల్లెల రాజేంద్రప్రసాద్. పోలెపొంగు వెంకటేశ్వర్లు. గుగ్గిళ్ళ అశోక్. గోవింద రమేష్. ఆరేంపుల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# “పోగొట్టుకున్న మొబైల్‌ను అందించిన:-

**-వైరాఎస్ ఐ వంశీకృష్ణ భాగ్యరాజ్**

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

బోడపాటి జయమ్మ భర్త బోడపటి భాస్కర్. నివాసం పాల్వంచ .25- 3-2023 నాడు వైరా టీజీఎస్ ఆర్టీసీ బస్టాండ్ నందు ఆపిల్ మొబైల్ రూ.95వేల విలువ గల దొంగలించబడింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జయమ్మ పాల్వంచ నుండి ఖమ్మం లో ఒక శుభకార్యానికి వెళుతూ మార్గమధ్యలోని వైరాలో జనం రద్దీగా ఉండటంతో మొబైల్ పోగొట్టుకున్నది తక్షణమే వైరా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆ మొబైల్ శుక్రవారం వైరా ఎస్సై వంశి కృష్ణ భాగ్యరాజ్. మొబైల్ ను ట్రేస్ అవుట్ చేసి పట్టుకొని, బాధిత బోడపాటి భాస్కరరావుకు అందించడం జరిగినది. ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు సహకరించిన కానిస్టేబుల్ విజయ్ కు బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.



# సావిత్రి భాయి పూలే ఆశయ స్ఫూర్తిని కొనసాగిస్తాం

**-రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయం**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




భారతీయ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే ఆశయస్ఫూర్తితో పోరాటాలు కొనసాగిస్తామని ఎస్.ఎఫ్. ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్ అన్నారు.సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ ఉమెన్స్ జూనియర్ కళాశాల కమిటీ కళాశాల కార్యదర్శి సింధు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దళితులు మహిళలు చదివితే నాలుకలు కోయాలి పాఠాలు వింటే చెవుల్లో సీసం పోయాలి అనే మానసిక చట్టాలను మట్టిలో పాతిపెట్టిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు.మను వాదుల విషమ షరతులను తన కాలిగోటికి కట్టేసి అనేక అవమానాలను, ఛీత్కారాలను భరించి చదువు నేర్పిన ధీరవనిత అని కొనియాడారు. మహిళలు కూడా విద్య నేర్చుకోవడం సహజమైన హక్కని, అందరూ చదవాలి.. అందరూ అసమానతలు లేకుండా బతకాలని పరితపించిన స్ఫూర్తిప్రదాత అని అన్నారు. సావిత్రిబాయి పూలే గొప్ప ఉద్యమకారిణి, రచయిత్రి, మంచివక్త, కులంపై కలంతో యుద్ధం నడిపిన కవయిత్రి.స్త్రీ, పురుష సమానత్వం కోసం సాగిన ఉద్యమాల్లో ఆమె ప్రత్యక్షంగా పాల్గొన్నారు. కులం, పురుషాధిక్య, సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్న ఏకైక మహిళ ఉద్యమకారిణి ఆమె. బ్రాహ్మణీయ ఆధిపత్య వర్గాల చేతుల్లోనే ఉన్న ఉద్యమాలకు ప్రత్యామ్నాయంగా సాగిన పోరాటాల్లో ఆమె పీడితుల పక్షాల అగ్రగామిగా నిలిచారు. 1852లో మహిళా సేవ మండలి పేరిట మహిళా సంఘాన్ని స్థాపించారన్నారు వితంతువుల పట్ల వివక్ష, అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా పోరాటాలు నడిపారు. అనాధ బాలలు, శూద్ర బాలికల ఒదరూ తన బిడ్డలని అక్కున చేర్చుకున్నారు.1873లో సత్యశోధక్ సమాజ్ మహిళా విభాగం పేరిట కులాంతర వివాహాలు చేపట్టాం న్నారు.భారతీయు లందరికీ సమాన ఉన్నత విద్య అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు కానీ నేడు దేశాన్ని కార్పొరేట్ శక్తులు ఏలుతున్నాయి అని అన్నారు. విద్య పేదలకు అందే పరిస్థితి లేదని సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్య అందరికీ అందే వరకు పోరాడుతామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయురాల దినోత్సవం గా జరపడం హర్షనీయమని అన్నారు. విద్య రంగంలో వచ్చే సమస్యలు పరిష్కారం కోసం ఆమె స్ఫూర్తితో విద్యార్థులు పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాగిణి కళాశాల కమిటీ అధ్యక్షురాలు పూజిత, శ్రీలత, శ్రీజ, శ్రావ్య, సింధు, నిత్య, సంజన, సంగీత, కీర్తన, త్రివేణి, నవ్య నగర నాయకులు వినోద్, మనోజ్, అంజలి , భవాని,త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



శుక్రవారం నాడు స్థానిక సత్తుపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, చేతుల మీదుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు, యువజన విభాగం నియోజకవర్గం అధ్యక్షులు మరీదు ప్రసాద్, సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తిన్నవలి రంగారావు, జిల్లా కార్యదర్శి గుడిద రామకృష్ణ, గోవర్ధన్ మోతే సుధాకర్ , తేజ ల పాటుగా వివిధ హెూదాల్లో కలిగిన బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి సావిత్రిబాయి పూలేకి భారతరత్న అవార్డును ప్రకటించాలి

**-తెలంగాణ ఉద్యద్మకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె. వి.కృష్ణారావు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



తెలంగాణ ఉద్యమకాల ఫోరం ఆధ్వర్యంలో మాతా సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను ఘనంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో నిర్వహించారు . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె. వి.కృష్ణారావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా అధికారంగా ప్రభుత్వం ప్రకటించడం శుభ పరిమాణం అని, సావిత్రిబాయి పూలే విద్యకు ఇచ్చిన ప్రాధాన్యత అలాగే ఆమె చేసినటువంటి త్యాగాన్ని గుర్తించి ప్రభుత్వ ఈ చర్య తీసుకుందని అన్నారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని , ఆమెకు భారతరత్న అవార్డు ఇవ్వాలని , ప్రతి పాఠశాలలో కళాశాలలో ఆమె ఫోటో ను పెట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆమె జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. బహుజనులంతా ఏకతాటిపై కి వచ్చి సావిత్రిబాయి పూలే దంపతులను ఆదర్శంగా తీసుకుని రాజాధికారం అనే అంతిమ లక్ష్యాన్ని చేరుకోవడానికి తమ వంతుగా ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలని ,బహుజన రాజాధికారం వచ్చినప్పుడే, మేమెంతో మాకు అంత వాటా వచ్చినప్పుడే సావిత్రిబాయి పూలే కి నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామని తెలిపారు . ఈ కార్యక్రమంలో పెళ్ళూరి విజయ్ కుమార్ , గద్దె వెంకట్రామయ్య , వేంపటి నాగేశ్వరావు నాయుడు , ధామల్ల సత్యనారాయణ , బాసాటి హనుమంతరావు , దాస్ మహారాజ్ , రెడ్డెబోయిన వరలక్ష్మి , కామని అనంతలక్ష్మి , స్వరూప , ధనలక్ష్మి , ప్రణయ్ , సాయి , తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర ప్రజా సేవకుడు డాక్టర్ మట్ట...

**- ఏరుగట్ల రామచంద్రపురంలో మట్ట జన్మదిన వేడుకలు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



పెనుబల్లి మండలం ఏరుగట్ల, రామచంద్ర పురం గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ కరిముల్లా ఆధ్వర్యంలో కేకును కత్తిరించి తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎరుగట్ల, రామచంద్రపురం గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ కుల మత వర్గాలు తావు లేకుండా పార్టీలకతీతంగా సేవలను అందిస్తూ ప్రజాభిమానం పొందిన గొప్ప రాజకీయ నేత, బడుగు బలహీన వర్గాల పేద ప్రజల మనిషి మట్టా దయానంద్ అని కొనియాడారు.

# నేడే కళాకారుల ఎంపిక



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ప్రముఖ సినీ గేయ రచయిత ప్రజావాగ్గేకారులు ప్రజాకవి వరంగల్ శ్రీనివాస్ రచించిన నూరేండ్ల నా ఊరు అనే గేయ కావ్యం 243 చరణాలతో 243 మంది గాయని గాయకుల చేత పాడించాలనే దృఢ సంకల్పంతో కళాకారుల ఎంపికను ఈరోజు జనవరి 4వ తేదీన ఖమ్మం స్థానిక అంబేద్కర్ భవనంలో ఉదయం 9:00 నుండి కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని నటి నటులు కొమ్ము రమేష్ తెలిపారు.ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల గాయని గాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభను కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుదూర ప్రాంతాల నుండి వచ్చేసిన గాయని గాయకులకు భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. కాబట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లా కళాకారులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు

# కల్లూరులో రక్తదానం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- రక్తదానం దాతలకు పండ్లు అందిస్తున్న ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధులు కటుకూరి రత్న తారక రాజన్న , వినుకొండ శ్రీనివాస్ , - రక్తదాన శిబిరం విజయవంతం**



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 3 :**

పట్టణంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జన్మదిన వేడుకలు సందర్భంగా శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది ఈ శిబిరాన్ని ఏ యం సీ మహిళా చైర్మన్ భాగం నీరజ ఘనంగా ప్రారంభించారు గ్రామాలు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ముందుగా వచ్చి రక్తదానం చేశారు అందులో భాగంగా అంబేద్కర్ నగర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద మట్ట దంపతుల అభిమాని ఉబ్బన రాంబాబు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జన్మదిన సందర్భంగా వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో భాగం ప్రభాకర్ చౌదరి సత్తుపల్లి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు పాప బత్తిని నగేష్ తక్కెళ్ళ పార్టీ ప్రసాద్ శివకుమార్ నాయక్ ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు కటుకూరి రత్న తారక రాజన్న ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కార్యనిర్వాహక అధ్యక్షులు వినుకొండ శ్రీనివాస్ ఉబ్బన రాంబాబు యాస శ్రీకాంత్ నోటి కృష్ణారెడ్డి లాల్ సింగ్ మాజీ గ్రామ సర్పంచ్ ధరావత్ మోహన్ నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పూలే దంపతుల దార్శనికతకు ప్రతిరూపం : నేటి మహిళా ప్రగతి

### కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహిస్తున్నటువంటి క్రమంలో కళాశాల నందు చరిత్ర మరియు మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ బి శ్రీదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గౌరవ అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య సావిత్రిబాయి పూలే దంపతుల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం మాట్లాడుతూ నాటి భారత సామాజిక వ్యవస్థలో కొనసాగుతున్న అసమానతలను దాటి అక్షర జ్ఞాన జ్యోతి వెలిగించిన జ్యోతిరావు పూలే ఆలోచన, ఆశయాలు,నిస్వార్థ సేవా తత్పరత దార్శనికతకు సావిత్రిబాయి పూలే ప్రతిబింబంగా మారిన క్రమమైతే, వారికి ప్రతిరూపంగా నేటి ఆధునిక భారతావనిలో మహిళ ప్రగతి తార్కాణం అని చెప్పుకోవచ్చని పూలే దంపతుల నిస్వార్థ సేవ కొనియాడారు. ఇక్కడ మీకు కోఆర్డినేటర్ టి ప్రభాకర్ రావు మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా



అధికారికంగా నిర్వహించాలని ప్రకటించటం సావిత్రిబాయి పూలే కి ఇచ్చే అతిపెద్ద గౌరవంగా స్వీకరించాలని సావిత్రిబాయి పూలే స్త్రీ విద్య కోసం చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సిబ్బంది కళాశాల మహిళా అధ్యాపకులు డాక్టర్ బి శ్రీదేవి, కృష్ణవేణి, బి సరిత లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ బి శ్రీదేవి, జి శేఖర్, గాయత్రి పరివార్ ఇంచార్జ్ సతీష్ కండెల్వాల్, పి ప్రభాకర్ రావు,డాక్టర్ బి నాగేశ్వరరావు, పి కృష్ణవేణి, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పి వెంకటేశ్వర్లు ,డాక్టర్ రాకేష్ శ్రీరామ ,జి శేఖర్ ,బి సరిత , టి రాజు, టి సురేంద్ర కుమార్, ఎస్ ఈశ్వర్ , డాక్టర్ ఎం రాజు, డి వెంకటేశ్వర్లు, వై యువ కుమార్, పి లక్ష్మణరావు వై సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు

# మంత్రి పొంగులేటిని సన్మానించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు దంపతులు

**సుజాతనగర్,సూర్య(మేజర్ న్యూస్)–** పలు అభివృద్ధి కార్యక్రమాల కై భద్రాద్రి జిల్లా పర్యటనకు వచ్చిన రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సుజాతనగర్ లోని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కుటుంబ



సభ్యులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు లను నాగా సీతారాములు దంపతులు శాలువాతో సన్మానించారు.

# ఏఐటియుసి కార్యాలయంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ ఆధ్వర్యంలో యునీయన్ విఠల్ రావు భవన్ లొ ఏఐటియుసి నూతన సంవత్సరం గోడ క్యాలెండర్ను శుక్రవారం యునియన్ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు కాంట్రాక్టు కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవెరుస్తామని అన్నారు.పది సంవత్సరాల తర్వాత గుర్తింపు సంఘం హొదాలో డైరెక్టర్లతొ కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలొ జరిగిన సమావేశంలో అనేక ఓప్పందాల చెయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రధానంగా టర్మినేషన్ అయిన సూమారు యాభై మంది జెఎంటిలను తిరిగి ఉద్యోగాలు ఇవ్వడం ఒప్పందం కుదిరిందన్నారు. మైనింగ్ స్టాఫ్,టెక్నికల్ స్టాఫ్, సూపరవైజర్స్ కు సూటబుల్ జాబ్ ఒప్పందం కుదిరిందని, అనేక అంశాలపై ఒప్పందం కుదిరిందని వారు తెలిపారు. ప్లేడె,పిహెచ్డి,ఎన్మైన్స్ పై త్వరలో ఆడిట్ కమిటీ తొ నిర్ణయం తీసుకుంటుందని అన్నారు.సొంత ఇంటికి కళ, పెరేక్స్ పై ఇంకంటాక్స్ కోలిండియా మాదిరిగా ఇప్పించుటకు త్వరలో చైర్మన్ స్థాయిలో జరిగే సమావేశంలో చర్చించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు, బానొత్ బాలాజీ,వాంకుడోత్ రమేష్, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి,సామ్యూల్,వడ్ల శ్రీనివాస్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై బిజెపి ప్రకటన హాస్యాస్పదం

### ఎఐయుకెఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బానోతు ధర్మ

### ఈనెల 9న డిమాండ్ డే నిర్వహించాలని పిలుపు



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** రైతులు సంపన్నులయ్యారని బిజెపి ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని ఏఐయుకెఎస్ జిల్లా సహాయ కార్యదర్శి భానోత్ ధర్మ అన్నారు.నేడు ప్రజలు,రైతులు కూలీలు ఎదుర్కొంటున్న డిమాండ్లను ప్రచారంలోకి తీసుకు రావడం కోసం అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో జనవరి 9న నిర్వహిస్తున్న ఆల్ ఇండియా డిమాండ్ డే ను జయప్రదం చేయాలని ధర్మ కోరారు.మండలంలోని అన్నారుపాడు గ్రామంలో డిమాండ్ డే పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ధర్మ మాట్లాడుతూ విత్తనాల నుండి మార్కెట్ వరకు రైతులకు భారత ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తుందని,భారత ప్రభుత్వం తరపున మోడీ ప్రభుత్వం ఊదరగొట్టిందని,వాస్తవానికి దూరంగా బిజెపి ప్రకటనలు చేస్తుందన్నారు.వ్యవసాయ మంత్రిత్వ శాఖ తన బడ్జెట్ కేటాయింపులను 2014-15 నుండి 2024-2025 వరకు ఐదు ఇంతలు పెంచినట్లుగా,ఫలితంగా రైతులు సంపన్నులయ్యారని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని,నేడు ఆ పరిస్థితికి విరుద్ధంగా ఉందన్నారు.అదే విధంగా వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి )ఐదు రెట్లు పెంచారా అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతుల,వ్యవసాయ కూలీలు,అసంఘటిత, ఐసీడీఎస్, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు ఐదు రెట్లు పెరిగాయా అని ప్రశ్నించారు. 2014 నుండి వ్యవసాయ కూలీల వాస్తవ వేతనాలు ప్రతి సంవత్సరం 113 శాతం తగ్గాయని భారత వ్యవసాయ మంత్రిత్వ శాఖ గణాంకాలు తెలియజేస్తున్నాయని ధర్మ తెలిపారు.మోడీ పాలనలో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నప్పటికీ,గత పదేళ్లలో నాలుగు ఫ్లాగ్ షిప్ పథకాల్లో బడ్జెట్ కేటాయింపులు ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్), ఎస్ఆర్ఆజివి, ఐసిడిఎస్, మిడ్ డే మీల్స్ మోడీ పాలనలో నిర్వీర్యమయ్యాయని విమర్శించారు. వ్యవసాయ కూలీలు,చిన్న సన్నకారు,మధ్య తరహా రైతుల రుణమాఫీ చేయాలని, అటవీ హక్కుల చట్టం 2006 సమగ్రంగా అమలు చేయాలని,పోడు భూములకు పట్టాలివ్వాలని,భూమి లేనివారికి భూమి,ఇల్లు లేనివారికి ఇళ్లు,నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని ఎఐయుకెఎస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త రైతాంగ ఉద్యమాన్ని చేపట్టిందని,ఉద్యమంలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొనాలని ధర్మ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీతారాం, సర్దార్, చందు, నోకియా, మునియా, నిల, సుజాత, శాంతి, సరోజ, పార్వతి, జగమాల్, జగదీష్, అజయ్ పాల్గొన్నారు.

# పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిధిగా ఉండాలి

### ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య.



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రజాస్వామ్య దేశంలో పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. ఇల్లందు జెకె కోటర్స్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సూర్య దినపత్రిక 20-25 క్యాలెండర్ను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోరం కనకయ్య మాట్లాడుతూ బహుజనుల పత్రికగా బిసి పత్రికగా పేరుపడ్డ సూర్య దినపత్రిక ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలకు వారధిగా నిలవాలని ఆయన కోరారు.దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వ పాలకుల ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల చర్యలను గలాన్ని పత్రికలు విపులంగా వివరించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించాలన్నారు. సమస్యల పరిష్కారంలో దిక్సూచి లాగా పత్రికలు వ్యవహరించాలన్నారు. పత్రికలు పార్టీలకు వత్తాసులాగా పలకవద్దని ప్రజల పక్షాన నీతి బద్ధంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు, మండల వైస్ మాజీ ఎంపీపీ మండల రాము, సీనియర్ పట్టన నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, భార్గవ్, ఆంధ్రజ్యోతి పాత్రికేయులు కొత్త వెంకటేశ్వర్లు, సాక్షి సీనరీ రిపోర్టర్ నాగేశ్వరరావు, మన తెలంగాణ సీనియర్ రిపోర్టర్ కుమార్, సీనియర్ టి న్యూస్ ఛానల్ రిపోర్టర్ సంతోష్, వార్త ఆర్సి ఇంచార్జ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుర్రం రాజేష్, సూర్య ఆర్సి ఇంచార్జ్ శనిగారపు రాజేష్, సిక్స్ టీవీ సీనియర్ రిపోర్టర్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సరికొండ ప్రసాద్, మన తెలంగాణ రిపోర్టర్ రాజేష్, సూర్య టౌన్ రిపోర్టర్ దాస్యం సురేంద్రబాబు ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ ఎల్ వీర మోహన్, నవతెలంగాణ సీనియర్ రిపోర్టర్ ఎస్ వేణుగోపాల్ , మనం ఆర్సి ఇంచార్జ్ రిపోర్టర్ ఏఎస్ రావు, ప్రజా జ్యోతి ఆర్సి ఇంచార్జ్ బత్తుల రాధాకృష్ణ, 999 టీవీ ఛానల్ రవి, విశాలాంధ్ర విజ్ఞాన్, ప్రజాతంత్ర మధు, 99 టివి శేఖర్, ధ్వని చాంద్ పాషా, నమస్తే తెలంగాణ శేషు, టీవీ ఫైవ్ రమేష్, సీనియర్ పాత్రికేయులు విజయ క్రాంతి ఆర్ సి వెంకటేశ్వర్లు, బిగ్ టీవీ ఛానల్ నందు, ప్రైమ్ నైన్ న్యూస్ ఛానల్ సీనియర్ పాత్రికేయులు శ్రీను, మహా టీవీ ఛానల్ సీనియర్ రిపోర్టర్ బండి రామారావు, పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ ఉద్యోగుల సర్వీసు అసోసియేషన్



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల సర్వీసు అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హబీబ్ అల్లా బేగ్ ప్రధాన కార్యదర్శి ముంతాజ్ అలీ, అసోసియేట్ అధ్యక్షుడు ఎండి గౌస్ పాషా, అహ్మద్ షరీఫ్, షేక్ హసీనా, సుధాకర్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు సహకారం అందిస్తున్న జమాతే ఇస్లామి హింద్

**చదువు తోనే దేశ అభివృద్ధి**

**కొత్త గూడెం మండల విద్యాశాఖ అధికారి దయాల్ సార్**



**కోతఘ్గూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** "చదువు సంస్కారం నేర్పుతుంది. చదువు సమాజం లో హుందాగా గౌరవం గా జీవించేలా చేస్తుంది" అని కొత్త గూడెం మండల విద్యాశాఖ అధికారి దయాల్ అన్నారు.జమాతే ఇస్లామి హింద్ రుద్రం పూర్, రామవరం శాఖా ఆధ్వర్యంలో రామవరం లోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వారి సాయంత్రం పూట అల్పాహారంగా నెల రోజులకు సరిపడా పండ్లు , బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమాతే ఇస్లామి హింద్ గత పదిహేను సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, దుస్తులు, అల్పాహారం రూపంలో సహకరిస్తున్నారని, వారికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలి అని కోరారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ చదువే సకల సమస్యలకు పరిష్కారం అని, చదువు మంచి చెడుల విచక్షణ తెలిపి ఉత్తమ సమాజానికి బీజం వేస్తుంది అని, అందుకే గత పదిహేను ఇరవై సంవత్సరాలు గా విద్యాభివృద్ధికి కృషి చేస్తుంది అన్నారు. ఈ సందర్భంగా దాత విజయవాడ కిశోర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు చేయుతను ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మాజీద్ రబ్బానీ, జాకీర్ నజీర్ భాయ్ , అబ్దుల్ నజీర్ , షమీం, ఇర్ఫాన్ పాఠశాల అధ్యాపకులు పాలుగోన్నారు.

## బుజ్జాయిగూడెంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు బీసీ హాస్టల్లో ఉండి విద్యను అభ్యసించినటువంటి 2001 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు చదివిన పూర్వ విద్యార్థులు బొజ్జయిగూడెంలో సమావేశం అయ్యారు . ఈ సందర్భంగా పర్యావరణ బాధ్యులు సిహెచ్ భద్ర మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహిస్తూ పర్యావరణాన్ని పరీక్షించాలని అలాగే అభాగ్యులకు అనాధలకు తమ వంతు బాధ్యతగా తోచిన సహాయం అందించాలని తెలిపారు. ఆనాటి విద్యార్థులు తమ తమ పొజిషన్స్ ను తెలుసుకుంటూ ఆనాటి విద్యా సంవత్సరము లో విద్యార్థినీ విద్యార్థులుగా గడిపిన ఆనంద క్షణాల్ని ఒకరికి ఒకరు గుర్తు చేసుకుంటూ భవిష్యత్తు కార్యాచరణ ఏ విధంగా ఉండాలో చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, బిక్షపతి, జ్యోతి, బస్ బ్రహ్మాచారి ,శివకుమార్, అజయ్,సదానంద చారి, కుమార్ స్వామి,రాము,రమేష్, మురళి, ప్రసాద్,పి.రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన జ్యోతి సావిత్రి బాయి జయంతి వేడుకలు

**పూలేకు నివాళులర్పించిన ఉపాధ్యాయులు.**



**కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్) –** జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా చిరుమళ్ళ ఆశ్రమ పాఠశాలలోశుక్రవారం ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు ఆధ్వర్యం లో ఉపాధ్యాయులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం జ్యోతి రావు పూలే ఎంతో మందికి విద్యను అందించిన మహనీయులని కొనియాడారు. మన దేశంలో మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా పనిచేసి నేటికీ ఎంతో మంది మహిళలకు ఆదర్శనీ యమ య్యారని పేర్కొన్నారు. పూలే ఇద్దరు దంపతులు సమాజంలో విద్య ప్రాధాన్యతను తెలియ జేస్తూ..ఎన్నో పాఠశాలను ప్రారంభించి ప్రతి ఒక్కరికీ అక్షర జ్ఞానం చేసారని, అలాంటి మహానియురాలిని వారి జయంతి సందర్భంగా స్మరించుకోవడం చాలా గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోల బోయిన గంగరాజు ఇరుప సత్యం బానోత్ శేఖర్ ఇరుప బాలరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పూలే దంపతులు చేసిన పోరాటం,చూపిన తెగువ స్ఫూర్తిదాయకం





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జడ్పీహెచ్ఎస్ బేతంపూడి, జడ్పీహెచ్ఎస్ బొమ్మనపల్లి, బోడు, జిహెచ్ఎస్ టేకులపల్లి పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి సులోచన రాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయురాలు పాఠశాల ఆవరణంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు.పూలే దంపతులు చేసిన పోరాటం,చూపిన తెగువ స్ఫూర్తిదాయకం అని అన్నారు.అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు.విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ జయంతిగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం ఆనందదాయకమని కేవలం ఉన్నత కులాల పురుషులకే పరిమితమైన విద్యను ఎన్నో అవమానాలను తట్టుకొని వీళ్ళందరితోపాటు వెనుకబడిన నిన్న కులాల వారందరికీ చేరువ చేశారని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు పలు పాఠశాలలో మహిళ అధ్యాపకులకు, ఉపాధ్యాయులకు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ తారా సింగ్, జ్యోతి రాణి, శ్రీనివాస్, అధ్యాపకులు బసవమ్మ, సత్యవతి, ముంతాజ్ అలీ, శంకర్రావు, శ్రీనివాసరావు, వరలక్ష్మి, ప్రమోద్ కుమార్, సంజీవరెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, సైదులు, గోపాలకృష్ణ, సురేష్, నాగలక్ష్మి, అధ్యాపకేతర సిబ్బంది రమేష్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి భాయి పూలే ఆశయ స్ఫూర్తి నీ కొనసాగిస్తాం- అబ్దుల్ నబి







**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** సావిత్రిబాయి పూలే ఆశయ స్ఫూర్తిని కొనసాగిస్తామని ఈ సందర్భంగా దేశంలో తొలి అధ్యాపకురాలు సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరపడం హర్షనీయమని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ పేర్కొన్నారు. సిపిఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతీయ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే ఆశయస్ఫూర్తితో పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు.సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమాన్ని కే వి పి ఎస్ , ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి మాట్లాడారు.'శూద్రులు, అష్పృశ్యులు చదివితే నాలుకలు కోయాలి. పాఠాలు వింటే చెవుల్లో సీసం పోయాలి' అనే మానసిక చట్టాలను మట్టిలో పాతిపెట్టిన సామాజిక విప్లవ మాతృమూర్తిసావిత్రిబాయి పూలే అని అన్నారు.మను వాదుల విషమ షరతులను తన కాలిగోటికి కట్టేసి అనేక అవమానాలను, ఛీత్కారాలను భరించి చదువు నేర్పిన ధీరవనిత అని కొనియాడారు.శూద్రులు విద్య నేర్చుకోవడం సహజమైన హక్కని, అందరూ చదవాలని, అందరూ అసమానతలు లేకుండా బతకాలని పరితపించిన స్ఫూర్తిప్రదాత సావిత్రిబాయి పూలే అని అన్నారు. సావిత్రిబాయి పూలే గొప్ప ఉద్యమకారిణి, రచయిత్రి, మంచివక్త, కులంపై కలంతో యుద్ధం నడిపిన కవయిత్రి.స్త్రీ, పురుష సమానత్వం కోసం సాగిన ఉద్యమాల్లో ఆమె ప్రత్యక్షంగా పాల్గొన్నారు. కులం, పురుషాధిక్య, సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్న ఏకైక మహిళ ఉద్యమకారిణి ఆమె. బ్రాహ్మణీయ ఆధిపత్య వర్గాల చేతుల్లోనే ఉన్న ఉద్యమాలకు ప్రత్యామ్నాయంగా సాగిన పోరాటాల్లో ఆమె పీడితుల పక్షాల అగ్రగామిగా నిలిచారు. 1852లో మహిళా సేవ మండలి పేరిట మహిళా సంఘాన్ని స్థాపించారు. వితంతువుల పట్ల వివక్ష, అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా పోరాటాలు నడిపారు. అనాధ బాలలు, శూద్ర బాలికలందరూ తన బిడ్డలుగా అక్కున చేర్చుకున్నారని తెలిపారు. 1873లో సత్యశోధక్ సమాజ్ మహిళా విభాగం పేరిట కులాంతర వివాహాలు చేపట్టారని భారతీయు లందరికీ సమాన ఉన్నత విద్య అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. నేడు దేశాన్ని కార్పొరేట్ శక్తులు ఏలుతున్నాయి అని అన్నారు. విద్య పేదలకు అందే పరిస్థితి లేదని సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్య అందరికీ అందే వరకు పోరాడుతామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయురాల దినోత్సవం గా జరపడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షతన జరిగినసభ లోశాఖ కార్యదర్శులు వీరభద్రం,పల్లి సుజాత,గడ్డం వెంకన్న, వైకుంఠం, కమల, కైసల్య , అమ్మి, వీరాస్వామి, పద్మ, రాజు, మల్లయ్య, వెంకటేశ్వర్లు, హుస్సేన్, భవాని, విజయ, సుజాత, లక్ష్మీ, నీలా రాణి, తదితరులు పాల్గొన్నారు.

## నవభారత్ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 108 సార్లు హనుమాన్ చాలిసా పారాయణం



**పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్)-** శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నవ నగర్ నవభారత్ లో ధనుర్మాసం సందర్భంగా హనుమాన్ చాలిసా పారాయణం ను గత 11 సంవత్సరాలుగా 108 సార్లు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మూడు గంటల వరకు ప్రధాన అర్చకులు నడదూర్ శేషాచార్యులు, వెంకట మురళీకృష్ణ చార్యులు, భాస్కర్ భక్తబృందంతే హనుమాన్ చాలిసా పారాయణం చేసారు. ఈ కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా టీచర్స్ డే గా ప్రకటించటం హర్షణీయం –మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)–** ప్రతి సంవత్సరం జనవరి 3వ తేదీ సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను చూసి మహిళలకు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన గౌరమని మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూలె జన్మదినాన్ని మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా జరపాలని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను ఒక మహిళా గా తాను అభినందిస్తున్నానన్నారు. మహిళలను ఇంట్లో పనిచేసే పనిమనిషిగా చూస్తున్న ఆనాటి సమాజంలో మహిళలకు విద్య కావాలని పూలె చేసిన పోరాటం, కృషిని కొనియాడారు. 1850 లోనే తన భర్త జ్యోతిరావు పూలే పడుతున్న తపనను అర్థం చేసుకొని తాను కూడా ఒక ఉపాధ్యాయురాలుగా మారి గడపగడపకు ఇంటింటికి తిరిగి మహిళలకు విద్య కావాలని వారికి విద్యను నేర్పించి మహిళల్లో చైతన్యం తీసుకుని వచ్చినటువంటి మహా చైతన్య నారి సావిత్రిబాయి పూలే అన్నారు. అలాగే 1852లో మహిళా మండలి స్థాపించి కుల వివక్షతను పోగొట్టేందుకు కృషి చేసిందని, 1883 లో ఒక శరణాలయాన్ని స్థాపించినది, బాల వితంతువులందరికీ ఒక ఆశ్రయం కల్పించి వారికి విద్య నేర్చి వారికి జీవనోపాధి కల్పించిందన్నారు. 1856 జూలై 26వ ప్రభుత్వం స్పందించి వితంతు పునర్వివాహ చట్టాన్ని అనాడు అమల్లోకి తెచ్చింది. ఆ రోజుల్లో ఆమె చేసిన కృషికి అప్పటి ప్రభుత్వం ఆమెను ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలుగా గుర్తించారన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించేందుకు ప్రభుత్వం కట్టుబడి విద్యాసంస్థల్లోనూ, బయట మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన అవసరం కూడా ఉందని అప్పుడే ఆమెకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ సందర్భంగా బాబుక్యాంప్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు నీరజ , కుంటి రమాదేవి ఇంచార్జ్ ని సన్మానించారు.

## ఛత్తీస్గఢ్...గరియాబంద్ జిల్లాలో ఎన్కౌంటర్

### ముగ్గురు మావోయిస్టుల మృతి

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) :** ఛత్తీస్గఢ్ రాష్ట్రం గరియాబంద్ జిల్లాలో శుక్రవారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. ఒరిస్సా సరిహద్దుల్లో ఉన్న గరియాబంద్ జిల్లా కందసార్, నాగేష్ గ్రామాల మధ్య ఉన్న అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారం మేరకు ఈ30, యంగ్ ప్లాటూన్ సిఆర్పిఎఫ్,ఎస్ఓజీ నువాసా బలగాల సంయుక్త ఆధ్వర్యంలో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలను చూసిన మావోయిస్టులు కాల్పులు ప్రారంభించారని భద్రతా బలగాలు కూడా ధీటుగా సమాధానం ఇచ్చి ఎందురు కాల్పులు జరిపారని ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందినట్లుగా గరియాబంద్ జిల్లా ఎస్పీ తెలిపారు.సంఘటనా స్థలంలో ఎదురు కాల్పులు ఇంకా జరుగుతూనే ఉన్నాయని మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నదన్నారు. ఈ ఘటనలో బలగాలు ఆధునిక ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు.మృతదేహాలను గుర్తించవలసి ఉన్నదన్నారు.

## రానున్న రోజుల్లో లిథియం మైనింగ్లోకి సింగరేణి

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) :**బొగ్గు ఉత్పత్తిలో 136 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి కాలరీస్ పునరుద్పాదక ఇంధన వనరుల వినియోగంపైన దృష్టి సారించి అందుకు అనుగుణంగా పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్తోందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. ఐఐటీ హైదరాబాద్ లో నిర్వహించిన భారత్–ఆస్ట్రేలియా కీలక ఖనిజాల పరిశోధన కేంద్రం ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సులో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సింగరేణిలో ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయగా.. మరో 259 మెగావాట్ల ప్లాంట్ల ఏర్పాటు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. వచ్చే ఏడాది నాటికి వీటిని పూర్తి చేయడం ద్వారా నెట్ జీరో ఎనర్జీ కంపెనీగా సింగరేణి గుర్తింపు సాధించనుందన్నారు.రాజస్థాన్లో 1500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు, రాష్ట్రంలోని జలాశయాలపై



ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్రాజెక్టులు, జియో థర్మల్ ప్లాంట్ల ఏర్పాటు కోసం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో తెలంగాణలో ఒక ప్రయోగాత్మక లిథియం ప్రాసెసింగ్ ప్లాంట్ స్థాపించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.సింగరేణి థర్మల్ ప్లాంట్ నుంచి వెలువడుతున్న బూడిదలో 500 పీపీఎంల పరిమాణంలో అరుదైన ఖనిజాలు ఉన్నట్లు అధ్యయనాల్లో వెల్లడైందని, వీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే అవకాశాలపై సమగ్ర అధ్యయనం చేయించనున్నట్లు తెలిపారు. స్వచ్ఛ ఇంధన రంగంలో సింగరేణిని అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యమన్నారు.

## సరైన స్థలంలో బస్సు షెల్టర్ ఏర్పాటు చేయండి– మాదిగ ఐక్యవేదిక



**సుజాతనగర్ సూర్య(మేజర్ న్యూస్)–** సుజాతనగర్ మండల కేంద్రంలో బస్సు షెల్టర్ తో పాటు పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ శు క్రవారం మాదిగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సుజాతనగర్ ఎమ్మార్వో, మండల ఎండీవో, గ్రామ సెక్రెటరీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. సుజాతనగర్ మండల కేంద్రంగా ఏర్పాటు అయినప్పటినుండి జన సమూహ రద్దీ ఎక్కువైందని,అనేక అవసరాల రిత్యా మండల పరిధిలో ఉన్న 20 గ్రామ పంచాయతీల నుండి ప్రజలు కేంద్రానికి వస్తున్నారని,అంతేకాక జూలూరుపాడు చంద్రుగొండ చుంచుపల్లి మండలాల నుండి కూడా వస్తున్నారని,అందువలన కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ లేక మహిళలతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని,ముఖ్యంగా మహిళల ఆత్మగౌరవాన్ని అర్థం చేసుకోవాలని,గతంలో సుజాతనగర్ మండల కేంద్రంలో బస్సు షెల్టర్ ఉండేదని,అది ఇప్పుడు ఎక్కడ ఉందో కనిపించడం లేదని,ప్రయాణికుల ఇబ్బందులు పరిగణం లోకి తీసుకుని కబ్జాకు గురైన బస్ షెల్టర్ ను పునర్నిర్మించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు,ఈ సందర్భంగా మండల మాదిగ ఐక్యవేదిక మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్ మాట్లాడుతూ ఇప్పటికే పలుమార్లు ఇట్టి విషయంపై నిరసన తెలిపామని,ఇప్పుడు అధికారులకు వినతి పత్రాలు అందించామని, వారు స్పందించి సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని చెప్పారని అన్నారు,పరిష్కారం చెయ్యకపోతే సుజాతనగర్ మండల కేంద్రంలో కమిటీ ఆధ్వర్యంలో 48 గంటల దీక్ష చేపడతామని అన్నారు. దీని విషయంపై అన్ని వర్గాల ప్రజలు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న, సిరిగిరి మురళి,సహాయ కార్యదర్శి కేసు పాక వెంకటేశ్వర్లు, మురిపిటి నాగేష్, మండల నాయకులు మురిపిటి గణేష్, రంగపురి వెంకటేశ్వర్లు, మురిపిటి కన్నయ్య ,గుండేటి బాలకృష్ణ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కరించాలి

### అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకే ఎస్ ) మండల కమిటీ డిమాండ్




**ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రజా సమస్యల పరిష్కరించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకే ఎస్)ములకలపల్లి మండల కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ ముద్రించిన పోస్టర్లు ములకలపల్లి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐయూకే ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషో ర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యుడు నూపా భాస్కర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చినట్టుగా నిదానంగా 6 గ్యారంటీలలో 200 యునిట్ కరెంట్ అందరికీ అమలు కాలేదని కొంతమందికి అమలు అయినా గ్రామీణ ప్రాంతాలలో చాలామందికి ఫ్రి కరెంటు రాలేదని అధికారులను అడిగితే సాంకేతిక లోపాలని అందుకని అందరికి రాలేదని చెప్తున్నటువంటి పరిస్థితి కనపడుతుందని విమర్శించారు. అదేవిధంగా రైతులందరికీ రూ 2 లక్షల రుణమాఫీని కాలేదని రైతులకు బ్యాంకు రుణాలు కూడా ఇప్పటికీ బ్యాంక్ అధికారులు రుణాలు ఇవ్వాలేదని రైతులు ఇబ్బందులు పడుతున్నారని కావున రైతులందరికీ ఏ ఆంక్షలు లేకుండా రూ 2 లక్షలు పూర్తిగా రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించినప్పటికీ కూడా అమలు కాలేదని ప్రభుత్వం ఇప్పటికైనా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సాగు భూములకు రైతు భరోసా ఇస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటికీ అమలు చెయ్యాలేదని వ్యవసాయ కూలీలు చిన్న సన్న కారు మధ్య తరహా రైతులందరికీ అటివీ హక్కుల చట్టం 2006 సమగ్రంగా అమలు చేయాలన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, భూమి లేని వారికి భూమి, ఆకిలితో ఉన్నవారికి ఆహారం, ఇల్లు లేని వారికి ఇల్లు, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన కార్యదర్శి నకిరేకంటి నాగేశ్వరరావు మండల కార్యదర్శి ఎర్రగోర్ల రామారావుతదితరు పాల్గొన్నారు.

## వనితకు వారధి వేసింది సావిత్రిబాయి పూలేనే

### పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ

### అంగన్వాడీ టీచర్స్ ని సన్మానించిన కౌన్సిలర్



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) –** మహాత్మ జ్యోతిబాపూలే సతీమణి సావిత్రిబాయి పూలే జయంతిని ప్రతి సంవత్సరం జనవరి 3 ను మహిళా టీచర్స్ డేగా ప్ర క టిం చి మహిళాభ్యుదయం పట్ల గౌరవాన్ని చాటుకున్న ప్రజా ప్రభుత్వానికి పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ ధన్యవాదాలు తెలియజేశారు. శుక్రవారం నెహ్రూ బస్తి 19వ అంగన్వాడి సెంటర్ లో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి ఆమె జయంతిని పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 సంవత్సరం జనవరి మూడో తారీఖున మహారాష్ట్ర లోని సతారా జిల్లా నయాగాం గ్రామంలో జన్మించారు అన్నారు ఆమెకు 9 వ సంవత్సరంలోనే 12 సంవత్సరాల వయసు గల జ్యోతిబాపూలేతో వివాహం జరిగింది భర్త ప్రోత్సాహంతోనే ఇంట్లోనే విద్య నేర్చుకుని మొట్టమొదటి స్త్రీ ఉపాధ్యాయురాలుగా పనిచేశారని అన్నారు. 1850వ శతకంలోనే మహాత్మ జ్యోతిబాపూలే సహకారంతో విద్యు తోనే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మిన సావిత్రిబాయి 1948లో పూణేలో మొట్టమొదటి బాలికల విద్యాలయాన్ని ప్రారంభించారు అన్నారు. స్త్రీ కి గుర్తింపు లేని రోజుల్లో స్త్రీ అభ్యున్నతి కోసం ఇంటింటికి తిరిగి బాలికలకు విద్యను నేర్పిన మహిళా చైతన్య దీప్తి సావిత్రిబాయి పూలే కొనియాడారు .స్త్రీలకి విద్య నేర్ప టం తోపాటు సామాజిక సేవలో భాగంగా వితంతు మహిళలకి చేసిన సేవను గుర్తించిన ప్రభుత్వం 1856 జులై 26న వితంతు పునర్వివాహ చట్టాన్ని తీసుకువచ్చింది ఆమె ఒక గొప్ప సంఘసంస్కర్త గుర్తింపు పొందారు. ఈ రోజున మహిళ టీచర్స్ దినోత్సవం సందర్భంగా టీచర్స్ కి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఎన్ సరోజ ,డి నీలవేణి ,ఎస్.కె షహనాజ్ బేగం సింధు ,హేమ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్టా మండల స్థాయి పోటీలు విజయవంతం



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 23 మండలాల్లో ఇంగ్లీష్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ,ఎస్సీఈఆర్టీ మరియు భారతి ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఇంగ్లీష్ ఒలింపియాడ్ మరియు ఉపన్యాస పోటీలు విజయవంతం అయినాయని ఎల్టా భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్ష కార్యదర్శులు షేక్ దస్తగిరి షేక్ మీరా హుస్సేన్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ తెలంగాణ,ఎస్సీఆర్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంగ్లీష్ ఒలింపియాడ్, ఉపన్యాస పోటీల వలన ప్రభుత్వ బడులలో ఉన్న విద్యార్థిని విద్యార్థులలో ఆంగ్లభాష నైపుణ్యాలు వ్యాకరణ అంశాలు పెరగటానికి ఎంతో దోహదపడతాయన్నారు. ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి ,ఆంగ్ల మధ్యమాన్ని పటిష్టం చేయుటకు ఈ పోటీలు ఎంతో ఉపయోగపడతాయి అన్నారు . తెలంగాణ విద్యార్థులు గ్లోబల్ విలేజ్ తో పోటీపడాలంటే ఆంగ్లంలో ఎంతో నైపుణ్యాలను ప్రదర్శించవలసి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ బడులలో తరగతి గదిలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఇంగ్లీష్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. అకాడమిక్ కన్వీనర్ గా కర్లపూడి సైదులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న హైస్కూలలోని ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారులు ఆంగ్ల ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలో పాల్గొన్న కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డు న్యూ గొల్లగూడెంలోని ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులను సత్కరించి వారి సేవలను గుర్తించి వారికి సన్మాన కార్యక్రమం చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాశీం పాషా శ్రావణి నెహ్రూ వార్డు పెద్దలు పాఠశాల చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)** – మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డులోని కూలీలైన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి . రవీందర్ పాఠశాలలో బోధిస్తున్న మహిళా ఉపాధ్యాయులు అయిన ఊహ, స్పందన లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రుక్మేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మెన్ సుజాత, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

### మహిళా ఉపాధ్యాయులకు శాలువాతో ఘనం సన్మానం

### సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివి: ఎంఈఓ జుంకీలాల్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆధునిక భారతదేశ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జూలూరుపాడు, పడమట నర్సాపురం, పాపకొల్లు, కాకర్ల, గుండెపుడి గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండలంలోని వివిధ గ్రామాల పాఠశాలల్లో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ జుంకీలాల్ మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. మహిళల అభ్యున్నతికి సావిత్రిబాయి పూలే విశిష్ట సేవలందించారని,వారికి విద్యను అందించే విధంగా పాఠశాలను నెలకొల్పి విద్యనందించారని తెలిపారు. అనంతరం పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలొ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య, ఎస్ కే మీరా సాహెబ్, సంజీవరావు, మంగవాణి, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, గురుమూర్తి, సంపత్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ కళాశాల వీడియో ఘటనపై ప్రభుత్వం విచారణ జరిపించాలి

### వీడియోలను చిత్రీకరించిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### వార్డెన్ చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వర్క అజిత్



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** మేడ్చల్ సీ.ఏం.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలల గర్ల్స్ స్టూడెంట్స్ వీడియోలు ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వర్క అజిత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. మేడ్చల్ సీవార్లో ఉన్న సి.ఎం.ఆర్.ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినీల బాత్రూమ్ లలో గత 3 నెలల నుండి స్పై కెమెరాలు పెట్టి అస్లీల వీడియోలు తీస్తున్నారు అని వార్డెన్ కళాశాల యాజమాన్యానికి తెలపగా. కళాశాలలో సౌకర్యాలు, ఫీజులు అక్రమాలు గురించి ప్రశ్నిస్తున్న విద్యార్థీనిలను అట్టి వీడియోలు బయట పెడతామని బెదిరింపులు బ్లాక్మెయిల్ పాల్పడుతున్నారన్నారు. ఈ చర్య సభ్య సమాజం తలదించుకునేలా ఉందని విమర్శించారు. ఈ చర్యలను అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రితిరెడ్డి అనే వార్డెన్ గత 3 నెలలుగా 300 పైగా విద్యార్థినిలను కెమెరాలతో చిత్రికరించారని, వాటిని తమ దగ్గర ఉంచుకోని ప్రశ్నిస్తున్న విద్యార్థినిలను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, ఈ అంశంపై పోలీసులు సమగ్ర విచారణ జరిపించాలన్నారు. యాజమాన్యం మల్లారెడ్డి, అతని తమ్ముడు గోపాల్ రెడ్డి పాత్ర పైన కూడా విచారణ జరిపించాలని, తక్షణమే వార్డెన్ ప్రితిరెడ్డిని, మల్లారెడ్డి, గోపాల్ రెడ్డి ని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఈ కళాశాలలో అనేక ఫిర్యాదులు ఉన్నాయని, విద్యార్థులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని, అయినా పోలీసులు, ప్రభుత్వం చర్యలు తగు చర్యలు తీసుకోకపోవడం వలన వీరి ఆగడాలు మరింత పెరిగి పోతున్నాయన్నారు. లక్షలాది రూపాయలు ఫీజులు పెంచి సౌకర్యాలు కల్పించకుండా, సరైన భోజనం. అందించకుండా అడిగిన విద్యార్థులను బెదిరింపులు చేస్తున్న ఈ యాజమాన్యం పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా భద్రత గురించి చర్చ జరుగుతున్న ఈ సమయంలో వారికి తెలియకుండా వీడియోలు తీసి బ్లాక్ మెయిల్ చేయడాన్ని తీవ్రంగా పరిగణనలోకి తీసుకుని కళాశాల గుర్తింపు రద్దు చేసి విద్యార్థులను వేరే కళాశాలలో తమ చదువులు నష్టపోకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజేష్, రాధా, కళ్యాణి, వైష్ణవి, వంశీ, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేశ తొలిమహిళా ఉపాధ్యాయరాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడకలు

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)** – దేశ తొలిమహిళా ఉపాధ్యాయురాలు,సంఘ సంస్కర్త మాతా సావిత్రిబాయి పూలే అని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయం ఎదుట ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ కుల,మత భేదాలకు అతీతంగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన సావిత్రిబాయి పూలే భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పీడిత ప్రజలు ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలితరంఉద్యమకారిణి అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే లక్ష్యాలు,ఆశయాల్ని అచరించాలనుకునే ప్రతి ఒక్కరూ ఆమె జీవితాన్ని అధ్యయనం చేయాలని,దేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలేనని చాటి చెప్పాలన్నారు. నేటి యువతి, యువకులు ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,శారద,నవ్య సమీరా,జానకి తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలంలోని కొత్తతండ (పి)పంచాయతీలో అయ్యప్పస్వామి ఇరుముడి కార్యక్రమానికి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర స్వాములు వినయ్, సరిరాం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా దేవ నాయక్, నాయకులు ముచ్చా సుధాకర్, సోమ్లు, భూక్యా కిషన్, ఇస్తార్, బాలకృష్ణ, బానోత్ రవి, చందర్ సింగ్, బన్సి లాల్, విజయ్, కోటి, సుదీప్, ఇతరులు పాల్గొన్నారు.

## పీవీకే 5 ఇంక్లైన్ మహిళా ఉద్యోగులకు రెస్ట్ రూమ్స్ ఏర్పాటు చేయాలి

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి నిర్వహించిన ఎక్సటర్నల్ రిక్రూట్మెంట్ లో సెలెక్ట్ అయిన మహిళా అండర్ మేనేజర్ ట్రైనీ లు, జె ఎం ఈ టీ ట్రైనీ లు, ఈ అండ్ ఎం సూపర్ వైజర్లు, టెక్నీషియన్స్ సుమారు 15మంది మహిళా ఉద్యోగులు పీవీకే 5మైన్ లో విధుల్లో చేరారు. వారికీ అన్ని సౌకర్యాలతో కూడిన రెస్ట్ రూమ్స్ ఏర్పాటు చేసి, వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో మైన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్ కు సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ , ఐ ఎన్ టీ యు సి తరపున వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన మేనేజర్ త్వరలో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు.



ఎండీ రజాక్ వైస్ ప్రెసిడెంట్, సైమన్ బ్రాంచి సెక్రటరి,చిలక రాజయ్య, కనకారావు, సాయి ప్రసాద్, వల్లాలసంబమూర్తి, బాలు, బోరింగ్ శంకర్, వై .శంకర్ ,సంపత్, ప్రభాకర్, శ్రీకాంత్, నాగేశ్వరావు, హరియా, భూక్య శ్రీరామ్, సందీప్, అరుణ్, కొమ్ము సాంబయ్య, శ్రీకాంత్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో వ్యక్తి కి జైలు శిక్ష

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** హత్య కేసులో వ్యక్తికి జైలు శిక్ష విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... 2022 ఫిబ్రవరి 7 న మధ్యాహ్నం షేకు యాకూబ్ పాషా తన తల్లి షేక్ ఫాతిమా తో గొడవపడి బండ బూతులు తిడుతూ అమ్మ ముఖం మీద దెబ్బలు కొట్టాడు. యాకూబ్ పాషా ను తన తల్లి నెట్టివేయగా కిందపడి దెబ్బ తగలగా,అంతలో తన మేనమామ షేక్ లతీఫ్ ఆయన కూతురు రజియాలు వచ్చి ఎందుకు కొడుతున్నావని అడగగా మేనమామ లతీఫ్ ను పెద్ద బండరాయితో తన ఛాతి మీద మోదగా సుహతప్పి క్రింద పడిపోగా, కొత్తగూడెం సంజీవని హాస్పిటల్ కు తీసుకొని వచ్చి ట్రీట్మెంట్ ఉండగా చనిపోయాడు. షేకు లతీఫ్ భార్య బీజాన్ బి సుజాతనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై ఎం. శ్రీనివాస్ కేసు నమోదు చేసుకోగా, దర్యాప్తు అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ కోర్టులో చార్ సీటు దాఖలు చేశాడు కోర్టులో పదిమంది సాక్షులను




విచారించిన అనంతరం గొడవ పడుతున్న క్రమంలో తన మేనమామ షేక్ లతీఫ్ రాగా క్షణికావేశంలో బండరాయితో కొట్టడం మానసిక,ఆర్థిక సామజిక స్థితులను పరిగణలోకి తీసుకొని 302 ఐపీసీ ని 304 పార్ట్ %××% ఐపిసిగా మార్చి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ 500 ల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసెక్యూటర్స్ నిర్వహించారు రాధాకృష్ణమూర్తి మరియు పివిడి లక్ష్మిలు నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై జి.ప్రవీన్ కోర్టు లైజాన్ ఆఫీసర్ ఇన్ వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్)హెచ్. సి. ఎన్. వెంకటేశ్వర్ రావు లు సహకరించారు.

## సావిత్రిబాయి ఫూలే జయంతి





### సింగరేణి మహిళా అధికారులకు సన్మానం

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా శుక్రవారం సింగరేణి ప్రధాన అస్పత్రి సి ఎం ఓ డాక్టర్ సుజాత శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ లయజాన్ ఆఫీసర్ పి హరి శంకర్,బిసి అండ్ ఓబీసీ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ ఎన్ రమేష్, జాయింట్ సెక్రటరీ కె వి ప్రకాష్ హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీల ను సత్కరించారు.కార్యక్రమంలో డాక్టర్ నారాయణరెడ్డి, శ్వేత తదితరులు పాల్గొన్నారు. సింగరేణి కాలరీస్ ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్మెంట్ జనరల్ మేనేజర్ బి నికోలస్ ను శాలువతో సత్కరించారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ, రమేష్, అధికారులు ఏజీఎం వెంకటాచారి డివైపిఎం సత్యనారాయణ, బీసీ నాయకులు కే. శ్రీనివాస్ వెంకటస్వామి పాల్గొన్నారు. కంపెనీ సెక్రటరీ ని కంపెనీ సెక్రటరీ కే సునీత దేవి ని శాలువాతో సత్కరించారు. హెడ్ ఆఫీస్ బీసీ అధికారులు, మహిళా బీసీ సోదరీమణులు బీసీ ఓబీసీ చీఫ్ లైసెన్స్ ఆఫీసర్ పి హరిశంకర్, ఏజీఎం ఎస్టేట్స్ వెంకటాచారి బిసి ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు జనరల్ సెక్రటరీ రమేష్ ,బీసీ నాయకులు కే శ్రీనివాస్,సిహెచ్ శ్రీనివాస్,ఈ వెంకటేశ్వర్లు నామ శ్రీనివాస్, ప్రియాంక,భార్గవి, రమ్యశ్రీ, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామవరం అంబేద్కర్ భవన్‌లో సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు

### ఘనంగా నిర్వహించిన "మాదిగ సంక్షేమ సంఘం"

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణం అంబేద్కర్ భవన్ మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగం జిల్లా అధ్యక్షుడు కొయ్యడు వెంకన్న అధ్యక్షత వహించగా ఎస్. నరసింహారావు, మాటేటి అంజయ్య ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బరిగెల భూపేష్ మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జనవరి 3 1831న మహారాష్ట్రలో జన్మించారని భారతదేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఉండటం మనకి గర్వకారణం అన్నారు.1848లో తన భర్త అయినా జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ సంఘసంస్కర్తగా పనిచేస్తూ మొట్టమొదటిసారి వెనుకబడిన బాలికలకు పాఠశాలను ఏర్పాటు చేసి విద్య బోధనలు నేర్పించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని జనవరి 3న ప్రభుత్వ



లాంచనాలతో "మహిళ ఉపాధ్యాయుల దినోత్సవం" గా జరుపుకోవాలని సిఫార్సు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య, కొత్తూరు మదనయ్య, పెరిక కిరణ్, ఇల్లందుల దుర్గయ్య, కొత్తూరి చుక్కయ్య మద్దికుంట గణేష్, శ్యాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుక

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్ )-** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి కోదుమూరు సత్యనారాయణ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి అయిన సావిత్రిబాయి పూలే ఈ భారత దేశంలో ప్రథమంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అణగారిన వర్గాల చదువులు నేర్పించిన గొప్ప మానవతావాది అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను అమలుపరిచే విధంగా ప్రభుత్వాలను కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ మహిళలు మల్లెల ఉషారాణి మునీలా, రాధిక జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కురి మెల్ల శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు కౌన్సిలర్ పల్లపు లక్ష్మణ్, పాల్గొన్నారు.

## సిపిఐ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్ )-** భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇదే రోజు మహిళా టీచర్స్ డే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం చాలా సంతోషకరం ఈ సందర్భంగా సెయింట్ మేరీ స్కూల్ టీచర్ శీలం వేలంగని కమలని వారి స్వగృహ మందు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కరిష రత్నకుమారి, ఎస్కే షాహిన్, మద్దెల విజయలక్ష్మి, షమీమ్, కైరునిసా, లత శ్రీ, వాహిని తదితరులు పాల్గొన్నారు.

## కోనేరు ఇంట్లో లంచ్ చేసిన రాష్ట్ర మంత్రి పొంగులేటి

**కొత్తగూడెం టౌన్, ( మేజర్ న్యూస్)-** రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి శ్రీనివాస్ రెడ్డి కొత్తగూడెం పర్యటనలో భాగంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు కోనేరు సత్యనారాయణ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల కలుసుకుని



పరామర్శించారు. మంత్రి పొంగులేటి వెంట ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి ,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావుతో పాటు జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు ఉన్నారు. అదేవిధంగా కోనేరు సత్యనారాయణ ఇంట్లో మధ్యాహ్నం భోజనాలు చేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కోనేరు పూర్ణచంద్రరావు జిల్లా కలెక్టర్,ఎస్పీ రోహిత్ రాజు, ఇంపాక్ట్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శేషాంజనేయ స్వామి, జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 20 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యం పట్టివేత..

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )** మండల పరిధిలోని వడ్ల గూడెం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచి న 20 క్వింటాల పిడిఎఫ్ బియ్యాన్ని డి సి ఎం వ్యాన్ పై ఆంధ్రకు తరలిస్తున్న క్రమంలో పట్టుకొని దానికి సంబంధించిన ఐదుగురుపై కేసులు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం వడ్లగూడెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పల్లె గ్రామాలు తిరిగి బియ్యాన్ని కొనుగోలు చేసి నిల్వ ఉంచిన బియ్యాన్ని వ్యాన్ పై ఆంధ్ర కి తరలిస్తున్న క్రమంలో వ్యానుని స్వాధీన పరుచుకొని బియ్యాన్ని ఆంధ్రకు తరలిస్తున్న ఐదుగురుపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ బియ్యం విలువ సుమారు రూ 40 వేలు ఉంటుందని తెలిపారు.

# సివిల్ సప్లై జిసిసి హమాలీ కార్మికుల రేట్ల ఒప్పందాన్ని అమలు చేయాలి

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై జిసిసి హమాలి కార్మికులు ఎగుమతి దిగుమతి రేట్ల ఒప్పందం 2023 డిసెంబర్లో ముగిసిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్ తెలిపారు. సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న సివిల్ సప్లై జీసీసీ హమాలీ సమ్మె శిబిరాన్ని రెండవ రోజు ప్రారంభించి అయన మాట్లాడారు. 2024 25 సంవత్సరాల నూతన రేట్లు పెంచాలని కోరుతూ హమాలీ కార్మికుల సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వానికి అనేక దఫాలు విన్నవించిన నేపథ్యంలో నూతన రేట్లు ఇతర సమస్యల పరిష్కారానికై పది నెలల తర్వాత కార్మిక సంఘాల సమక్షంలో చర్చలు జరిపి ఎగుమతి దిగుమతి నూతన రేట్లను ప్రస్తుతమున్న 26 నుండి 29 అనగా మూడు రూపాయలు పెంచారు. ఈ పెరిగిన రేట్లు 2024 జనవరి నుండి అమలు చేస్తామని ఏరియర్స్ సహా చెల్లిస్తామని మహిళ స్వీపర్లకు గోదాముల సామర్థ్యాన్ని బట్టి ప్రస్తుతం చెల్లిస్తున్న వేతనాలు పైన రూ 1000 లు అదనంగా పెంచాలి. బోనస్ రూ 6,500 నుండి 7500 కు ఇవ్వాలని యూనిఫామ్ స్టిచ్చింగ్ కుట్టుకూలీ చార్జీలు 1300 నుండి 1600 కు దసరా పండగ సందర్భంగా ఇచ్చే స్వీట్ బాక్సో 800 నుండి 900 కు పెంచుతూ సివిల్ సప్లై హమాలీ వలె జిసిసి హమాలీలకు పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని ఇతర సమస్యల పరిష్కరిస్తామని కమిషనర్ సంబంధిత అధికారులకు అంగీకరించటం జరిగింది. ఈ హామీలను వారం రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన సివిల్ సప్లై అధికారులు మూడు నెలలు కావస్తున్న జరిగిన ఒప్పందం ప్రకారం నేటికీ కనీసం జీవో విడుదల చేయలేదు. గత ఒప్పందాల సందర్భంగా చర్చలు జరిగిన తర్వాత జీవో విడుదల చేసి వెంటనే పెరిగిన రేట్ల ప్రకారం ఏరియాస్ అందించటం జరిగింది. గత ఒప్పందాల భిన్నంగా సంవత్సరకాలం గడిచినా నేటికీ హ మాలీల సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం హమాలీలకు ఆర్థికపరంగా నష్టపరచడం తప్ప మరొకటి కాదు పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే ఇచ్చిన హామీలు అమలు చేయాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కే సత్య సివిల్ సప్లై జిసిసి హమాలి జిల్లా కార్యదర్శి మొగిలి, శ్రీను, రమేష్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# సెలబ్రెటీ మేకప్ ట్రైనర్ గ్రేస్ మేకప్ అకాడమీ ఆధ్వర్యంలో వన్డే సెమినార్







**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని విద్యానగర్ కాలనీ రామా ఫంక్షన్ హాల్ లో సయ్యద్ నస్రీన్ ప్రొఫెషనల్ సెలబ్రెటీ మేకప్ ట్రైనర్ గ్రేస్ మేకప్ అకాడమీ ఆధ్వర్యంలో వన్డే సెమినార్ శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, మాజీ ఎంపీపీ భాగవత్ శాంతి, కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, షీ టీం ఎస్సై రమాదేవి, డాక్టర్ ఏ ఉషారాణి, సిడిపిఓ రేవతి, ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు. ఈ సెమినార్ ముఖ్య ఉద్దేశం ప్రతి మహిళ తన సొంత ఆలోచనలతో, సొంతగా నిలబడాలన్నారు. పుట్టి పెరిగిన ఊరికి ఏదైనా చేయాలి అనే ఆలోచనతో హైదరాబాద్లో ఎంతో బిజీగా ఉన్నా కొత్తగూడెంలో సెమినార్ ను నిర్వాహకులు నిర్వహించడం హర్షనీయమన్నారు. భద్రాద్రి జిల్లా లో ఇల్లందు భద్రాచలం మణుగూరు సత్తుపల్లి కొత్తగూడెం నుండి సుమారు 250 మంది మహిళలు ఈ సెమినార్ కు హాజరయ్యారు. హాజరు అయిన ప్రతి మహిళకు రూ 1000 లు విలువ గల మేకప్ గిఫ్ట్ అండ్ సర్టిఫికెట్ అందజేశారు.

# కేటీపీ ఎస్ -5,6 దశలలో వాలీ బాల్ క్రీడాకారులను సన్మానించిన చీఫ్ ఇంజనీర్ ప్రభాకర రావు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** ఇటీవల డిసెంబర్ 28.వ తేదీ నుంచి 30 వరకు విద్యుత్ సౌధ, హైదరాబాద్ స్పోర్ట్స్ కౌన్సిల్ వారి ఆద్వర్యంలో ఈ ఆర్ పి సెంటర్ లో నిర్వహించిన టీజీ జెన్ కో స్టేట్ ఇంటర్ ప్రాజెక్ట్స్ వాలీబాల్ టోర్నమెంట్ -2024-25 లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి సాధించిన కేటీపీ ఎస్ -5, 6 దశల క్రీడాకారులు కెప్టెన్ వై.టి.ఎం కే రాజు (నాని), మేనేజర్ టి. వీరస్వామి, వైస్ కెప్టెన్ సి హెచ్. జేమ్స్ బాబు లను కేటీపీ ఎస్ -5,6 దశల చీఫ్ ఇంజనీర్ ప్రభాకర రావు శుక్రవారం సన్మానించారు. అదేవిధంగా టోర్నమెంట్ లో పాల్గొన్న క్రీడాకారులను ఘనంగా సన్మానించటం జరిగినది. ఈ సంధర్భంగా ప్రభాకర రావు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో టీ ఎస్ జెన్ కో స్తాయిలో ఇప్పటివరకు జరిగిన అన్ని గేమ్స్ లో మన కేటీపీ ఎస్ 5,6 దశల క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరచి బహుమతులు సాధించటం విశేషమని అలాగే క్రీడలు మనకు శారీరకంగా, మానసికంగా ఎంతో మేలు చేస్తాయన్నారు.

# బి.టీ, సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోచాతకొండలోని 6వ బెటాలి యన్ కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి, అదనపు కమాండెంట్ ఏ .అంజయ్య ఆధ్వర్యంలో బి.టీ/ సి. సి 1.7 కి:మీ రోడ్డు నిర్మాణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర మంత్రి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార , పౌర సంబంధాల శాఖ మత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వచ్చి శంకుస్థాపన చేశారు, ఈ కార్యక్రమానికి అతిథులుగా ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామసాహయం రఘురాం రెడ్డి , కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు , కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ లు డి.శ్రీను వసరావు, అబ్దుల్ రషీద్, సూపర్ వైజర్ ఇంజనీర్ హేమలత, కార్యనిర్వహక ఇంజనీర్ వెంకటేశ్వరావు , ఆర్.ఐ లు శ్రీ రామ సత్యనారాయణ , రాం బ్రహ్మం, ఉదయ్ , జి.వి రామారావు , హరేంద్రనాథ్, శ్యామ్ ప్రసాద్, జిల్లా ముఖ్య అధికారులు , బెటాలియన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్రమిత భూములను తక్షణమే స్వాధీనం చేసుకోవాలి

## గిరిజన అభ్యుదయ సేవా సంఘం అధ్యక్షుడు దుబ్బరాజు డిమాండ్



**చర్ల, సూర్య(మేజర్ న్యూస్) :** కబ్జా కోరల్లో ఉన్న ప్రభుత్వ భూములను అదికారులు తక్షణమే స్వాదీన పరుచుకోవాలని లేకుంటే ఆ భూముల్లో నిరుపేద గిరిజనులు జెండాలు పాతవలసి వస్తుందని గిరిజన అభ్యుదయ సేవా సంఘం అధ్యక్షుడు దుబ్బా రాజు హెచ్చరించారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని లంక భూములతో పాటు మండల కేంద్రంలో విలువైన ప్రభుత్వ భూములను గిరిజనేతర భూస్వాములు ఆక్రమించుకున్నా పట్టించుకునే నాధుడే లేడని ఆరోపించారు. 2018 లో గోదావరి పరివాహక గ్రామాల్లోని లంకలకు వెళ్ళే రహదారిలో ఆక్రమణదారులను రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో తొలగించి సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేసినప్పటికీ ఆ భూములను మళ్ళీ ఆక్రమించుకున్నారని, విషయం తెలిసి కూడా రెవెన్యూ అధికారులు ఇంతవరకు ఆక్రమణలు తొలగించలేదని ఆక్షేపించారు. తక్షణమే ప్రభుత్వ భూములను సర్వే చేసి నిరుపేద గిరిజన పేదలకు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ చెరువులు సైతం కబ్జాకు గురవుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవటం లేదని ఆరోపించారు. ఈ మేరకు సంఘం సభ్యులతో కలిసి తహసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పూనెం రవికుమార్, కోరం చిన్న ముత్యాలు, కాక వెంకటేశ్వర్లు, కాక వీరన్న, అశోక్, సోడి రామకృష్ణ పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడల్లో సత్తా చాటిన అథ్లెటిక్స్ అభినందించిన మంత్రి పొంగులేటి, ఎంపి ఆర్ఆర్ఆర్, ఎమ్మెల్యే కూనంనేని



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ 2024 క్రీడా పోటీలలో భాగంగా రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులు సత్తా చాటారు. రాష్ట్రస్థాయిలో జిల్లాకు పేరు తెచ్చిన అథ్లెటిక్ క్రీడాకారులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాషా అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ చుంచుపల్లి మండల కౌన్సిల్ సభ్యులు - సీనియర్ అథ్లెటిక్స్ జాతీయ క్రీడాకారుడు ఎండీ బాబ్జి, న్యూస్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ కోచ్ మల్లికార్జున్, కరాటే కోచ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194 జయంతి

**-సంఘ సంస్కర్తలు స్ఫూర్తితోఛాందససంప్రదాయాలకువ్యతిరేకంగా పోరాడాలి,- :మాజీ ఎంపిపి బొంతు సమత :ఐద్వా సీనియర్ నాయకులు మచ్చా మణి**



వైరాసూర్యమేజర్ న్యూస్‌ః

చదువుల తల్లి సావిత్రి భాయి పూలే అని వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత, ఐద్వా సీనియర్ నాయకులు మచ్చా మణి అన్నారు, శుక్రవారం వైరా బోడేపూడి భవన్ లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు.తొలిత సావిత్రి భాయి పూలే చిత్రపటానికి ఐద్వా సీనియర్ నాయకులు మచ్చా మణి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఐద్వా పట్టణ కార్యదర్శి తోట కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన సభలో మాజీ ఎంపీపీ బొంతు సమత మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి గా నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన యోధురాలు అన్నారు.మహిళ విద్య ద్వారా సమాజం లో మార్పు రావడానికి అవకాశం ఉందని జ్యోతీరావ్ పూలే బలంగా విశ్వసించి తన భార్య సావిత్రి భాయి పూలే తొలి ఉపాధ్యాయురాలుగా తొలి అడుగు వేసిన దీర వనిత అన్నారు,కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి శూద్రుల, అస్పృశ్యతకి వ్యతిరేకంగా మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు.

పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకరిణి అన్నారు, సావిత్రి భాయి పూలే, జ్యోతి రావు పూలే, రాజారామ్ మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం పంతులు, సఘ సంస్కర్తలు స్ఫూర్తితో ఛాందస వాదాలకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాల్సిన అవసరం ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ నాయకులు కంసాని మల్లికంబా గుమ్మా, సాయి లక్ష్మి, బత్తుల ప్రమీల, నర్వనేని ఆదిలక్ష్మి, చావా కళావతి, తాటి కృష్ణకుమారి,భూక్యా విజయ, కావ్య తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో సాటిలేని మట్టా:-రాయల రాము

**-పౌరుషానికి ప్రతిరూపం- మానవత్వానికి మరోరూపం**

**-పండుగలా దయానంద్ జన్మదిన వేడుకలు..**

**-50 మందికి పైగా రక్తదానం**







తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-

సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలి భర్త,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మట్టా దయానంద్ జన్మదిన వేడుకలను మండలంలో శుక్రవారం ఓ పండుగలా నిర్వహించారు.మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము ఆధ్వర్యంలో దయానంద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జన్మదిన వేడుకల కేకును ఆయనతోపాటు తల్లాడ మండల అధ్యక్షులు కాపా సుధాకర్,తుమ్మలపల్లి రమేష్,కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి,దగ్గుల రఘుపతి రెడ్డి,దుండేటి వీరారెడ్డి,వేమి రెడ్డి కృష్ణారెడ్డి, జక్కంపూడి కిషోర్,దిరిశాల నరసింహారావు హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారీగా హాజరైన యువకులు సుమారు 50 మందికి పైగా తలసేమియా వ్యాధిగ్రస్తులు కోసం రక్తదానాన్ని చేశారు.అనంతరం రాయల రాము మాట్లాడుతూ పౌరుషానికి ప్రతిరూపం,మానవత్వానికి మరో రూపం,మంచితనానికి అసలు రూపం దయగల దయానంద మాత్రమేనని అన్నారు.ఎన్నో ఒత్తిడులు,ఎన్నో ఒడిదుడుకులు,ఎన్నో అవమానాలు,ఎన్నోసార్లు అవహేళనలు ఎదురైన జనమే తన శ్వాసగా ఎవరికి లొంగకుండా ఆర్థికంగా వెనకడుగులో ఉన్న జనమే తన బలమని ముందుకు సాగి పట్టు వదలని విక్రమార్కుడిలా అనుకున్నది సాధించిన నేత దయానంద్ అని అన్నారు.స్వలాభం కోసం కాకుండా ప్రజా శ్రేయస్సు కోసం,ప్రగతి కోసం అనునిత్యం పరితపించే కల్మషం లేని నాయకుడు దయానంద్ అని,ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే నానుడినీ నిజం చేసిన కుటుంబ మట్టా కుటుంబం అని ఆయన అన్నారు.డబ్బే పరమావధిగా వైద్యం చేస్తున్న ఈ రోజుల్లో ఎన్నో పేద కుటుంబాలకు ఉచిత వైద్యం అందిస్తూ ఎందరో జీవితాలలో మట్టా దంపతులు వెలుగులు నింపుతున్నారని ఆయన కొనియాడారు.రాజకీయాలు ఎన్నికల సమయంలోనే నని,ఎన్నో విమర్శలు ఎదురవుతున్నా సమస్యలతో తన చెంతకు వచ్చిన రాజకీయ ప్రత్యర్థులను సైతం ప్రేమతో ఆహ్వానించి విద్యావంతుడి యొక్క గొప్పతనాన్ని నిరూపిస్తున్నారు అని అన్నారు.ఆదర్శ దంపతులుగా భార్య వేసే ప్రతి అడుగులో అండగా ఉంటూ సత్తుపల్లి నియోజకవర్గాన్ని ఏడాదిలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతున్న నాయకులు మట్టా దంపతులని అన్నారు.సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దీవెల కృష్ణయ్య,మారెళ్ళ మల్లికార్జునరావు,సామినేని రామ అప్పారావు,గోవిందు శ్రీనివాసరావు,తాళ్ల జోసెఫ్,కటికి కిరణ్ కుమార్,మూకర ప్రసాదు,తాళ్ల వెంకటేశ్వర్లు,వెంకటాచారి,తడికి మల్ల వెంకటేశ్వర్లు,పొన్నం కృష్ణయ్య,అయినాల నరసింహారావు,కోసూరు వెంకటేశ్వర్లు,నాయకులు పాల్గొన్నారు.

# తల్లాడ హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు ఖమ్మంకు బదిలీ

**- సన్మానించిన ఎస్సై కొండలరావు, సిబ్బంది..**



ఖమ్మం (సూర్య బ్యూరో): తల్లాడ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించిన ఆంజనేయులు ఖమ్మంకు బదిలీ అయ్యారు. సుదీర్ఘ కాలం పాటు ఇక్కడ పనిచేసిన ఆయన సాధారణ బదిలీలో భాగంగా ఖమ్మంకు వెళ్లారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయనను తల్లాడ పోలీస్ స్టేషన్లో ఎస్సై కొండలరావు, పోలీస్ సిబ్బంది శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు శిల్డ్ ను బహుకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకటేశ్వరరావు, బాలాజీ, కృష్ణ, శేశి కుమార్, రంజిత్, లక్ష్మణ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పోలీసుల దాడి

**-6 గురు వ్యక్తులపై కేసు..**



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి జనవరి3) మండలం మంగళితండా సమీపంలో పేకాట స్థావరంపై శుక్రవారం కారేపల్లి పోలీసులు దాడి చేశారు. మంగళితండా సమీపంలో చెరువు వద్ద పేకాట అడుతున్నారని సమాచారంతో పోలీసులు దాడు జరపగా పిల్లలమర్రి వెంకటేష్, దారావత్ చంటి, దారావత్ గాంధీ, వాంకుడోత్ వీరన్నలు అదుపులోకి తీసుకోగా బాలకృష్ణ, బాబురావు లు పరారైనారు.వారి వద్ద నుండి 4 సెల్ ఫోన్లు,రూ.2020 నగతు, 4 మోటర్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం తెలిపారు. 6గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# మహిళల హక్కులపై ఐద్వా పోరాటాలు

**-సింగరేణిలో ముమ్మరంగా సభ్యత్వాల చేర్పింపు..**



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి జనవరి3) మహిళల హక్కుల రక్షణకు ఐద్వా నిరంతర పోరాటాలు చేస్తుందని ఐద్వా కారేపల్లి మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి అన్నారు. శుక్రవారం కారేపల్లి మండలం లోని విశ్వనాథపల్లి, మాణిక్యారం, పాటిమీదిగుంపు, చీమలపాడు, కోయగుంపు,గాంధీనగర్,వడ్డెరగుంపు, ఎర్రబోడు గ్రామాల్లో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలలతో పాటు ఐద్వా సభ్యత్వాల నమోదు నిర్వహించారు. ఈసందర్భంగా కే.ఉమావతి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంలోని పెద్దలు మహిళలకు హక్కులు లేకుండా చేయటానకి మనుధర్మశాస్త్రం ను అమలు చేయాలని ప్రకటనలు చేస్తున్నారన్నారు. మనుధర్మ శాస్త్రం మహిళలు, బడుగు, బలహీన వర్గాలు అణచివేయటానికి నిర్దేశించిందన్నారు. మహిళలపై దాడులు నిరోదించటంలో పాలకులు విఫలమవుతున్నారన్నారు. మహిళ పోరాట శక్తి సమాజంలో సమవాటాను దక్కించుకోగల్గుతామన్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి సూరబాక ధనమ్మ, నాయకురాళ్లు కరపటి అరుణ, మేకల స్వరూప, కేసగాని నీలిమ,రాచర్ల రాణి, రమ్య,కరపటి సీతమ్మ,శాంతమ్మ, నాగమణి,వరలక్ష్మి, కరపటి రాంబాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 2025 జనవరి 9 న డిమాండ్ డే జరపాలి..

**-పోలంపల్లిలో పోస్టర్ ఆవిష్కరణ..గూగులోతు తేజ నాయక్.**

**-వ్యవసాయానికి సబ్సిడీలు అందించాలి.. రైతుని పండించిన పంటలన్నీ ప్రభుత్వాలే కొనుగోలు చేయాలి..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జనవరి3)మండల పరిధిలోని పోలంపల్లి గ్రామంలో ఎమ్మెల్ మాస్ లైవ్ గోడ పత్రికలు ఆవిష్కరించడం జరిగిందని గుగులోత్ తేజా నాయక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ.. వ్యవసాయానికి కావలసిన విత్తనాల, పెరుగులో పురుగు మందులు నాణ్యమైన మార్కెట్లో సప్లై లేక నకిలీ విత్తనాలను వాడి నష్టపోతున్న రైతులు. రైతులకు భారత ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తుందని.ఇది డిసెంబర్ 23,2024న భారత ప్రభుత్వం తరఫున వివిధ జాతీయ వార్త పత్రికల్లో పూర్తి మొదటి పేజీ ప్రకటన ద్వారా మోడీ పాలన యొక్క వాదన.అయితే గ్రౌండ్ రియాలిటీ ఏంటి రైతుల జీవిత అనుభవాలు ఏమిటి?వ్యవసాయ కూలీలు అసంఘటిత ఐసిడిఎస్ మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు ఐదు రేట్లు పెరిగాయి లేదు 2014 నుండి వ్యవసాయ కూలీల వాస్తవ వేతనాలు ప్రతి సంవత్సరం ఒకటి పాయింట్ మూడు శాతం తగ్గాయి ఇది మా గణాంకాలు కాదు భారత వ్యవసాయ మంత్రిత్వ శాఖ గణాంకాలు ఇదే విధంగా వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధర ఎంఎస్పి విషయంలో ఐదు రేట్లు పెంచారు.మళ్లీ లేదు మోడీ పాలనలో ఐదు రెట్లు పెంచండి అని జమ్ముల ప్రచారం చేస్తున్నప్పటికీ వాస్తవానికి గత పదేళ్లలో నాలుగు స్లాగ్షిప్ పథకాల్లో బడ్జెట్ కేటాయింపులు ప్రజా పంపిణీ వ్యవస్థ ఎన్ఆర్ఈజీఎస్ ఐసిడిఎస్ మిడ్ డే మిల్స్ లు మోడీ పాలలో నిర్వీర్యమయ్యాయి. మోడీ పాలన యొక్క కార్పొరేట్ అనుకూల.ధనిక పేద రైతు వ్యతిరేక విధానాల యొక్కఅంతిమ ఫలితం ఐదవ అతిపెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థ యొక్క చురుకైన ప్రచారం ఉన్నప్పటికీ ప్రపంచ ఆకలి సూచికలో భారతదేశం యొక్క ర్యాంకు 127 దేశాలలో 105 వ స్థానంలో ఉంది.ఎందుకు ఈ వైరుధ్యం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఐదవ స్థానంలో ఉంది కానీ ప్రపంచ ఆకలి సూచికలో 105 లో ఉందని,ప్రస్తుతం దేశంలో నెలకొని ఉన్న అంతరాలను తగ్గించడానికి ఆలిండియా యునైటెడ్ కిసాన్ సభ కింద తక్షణ మరియు బర్నింగ్



డిమాండ్లను ప్రాచుర్యంలోకి తీసుకురావాలని జనవరి 9 2025న ఆల్ ఇండియా డిమాండ్ గా ప్రకటించింది.సాగు బొమ్మలకు రైతు భరోసా ఒకేసారి ఇవ్వాలి.రైతు రుణమాఫీ సమగ్రంగా అమలు చేయాలి.ఎంఎస్పి చట్టబద్ధం చేయాలి సమగ్ర ఖర్చుల మీద 50% అదనంగా ఎంఎస్పి నిర్ణయించాలి.ఎన్ఆర్ఈజీఎస్ లో 200ల రోజుల పని రోజుకు 600 కనీస వేతనం ఇవ్వాలి.అటవీ హక్కుల చట్టం2006ను సమగ్రంగా అమలు చేయాలి.పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి.భూమిలేని వారికి భూమి ఆకలితో ఉన్న వారికి ఆహారం ఇల్లు లేని వారికి ఇల్లు మరియు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలి.న్యాయం సామాజిక ఆర్థిక అంతరాలు లేకుండా చూడాలి.ఈ కార్యక్రమానికి సింగరేణి మండలం నాయకులు,రావుల నాగేశ్వరావు,ధరావత్ సక్రు నాయక్,పులకాన్ని సత్తిరెడ్డి,భూక్యా నాగరాజు,గుగులోతు రాము,గుగులోతు వీరన్న హరి తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే వర్ధంతి ఘనంగా నిర్వహించిన ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు..

**సావిత్రిబాయి పూలే చిత్రపటాన్ని పూలమాల వేసి నివాళు.. ప్రధానోపాధ్యాయ శ్రీనివాస్..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జనవరి3)మండలంలోని రేలకాయలపల్లి గ్రామంలో ప్రభుత్వ గిరిజన ఉన్నత ఆశ్రమ పాఠశాలలో సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులైన ఎన్. శ్రీనివాసరావు ఉపాధ్యాయ సిబ్బంది సావిత్రిభాయి పూలే చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్ శ్రీనివాసరావు శుక్రవారం ఆయన మాట్లాడుతూ...సావిత్రి భాయి పూలే గొప్ప సంఘసంస్కర్త,మేధావి,రచయిత్రి భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయురాలు అని పేర్కొన్నారు.సావిత్రిబాయి పూలే తొమ్మిదో ఏటనే 'జ్యోతిరావు పూలేతో వివాహం జరిగింది.అప్పటికి ఆమె నిరక్షరాస్యురాలు.తన భర్త జ్యోతిరావు పూలే తనే దగ్గర ఉండి తన గురువుగా తనకు విద్యాభ్యాసం చేశారు.తను నేర్చుకున్న విద్య వృధా కావడం ఇష్టం లేని సావిత్రిభాయి పూలే గారు తన లాగే అందరు మహిళలు చదువుకోవాలని తన భర్త సహకారంతో 1948 జనవరి ఒకటో తేదీన దేశంలోనే తొలి బాలిక పాఠశాలను స్థాపించడం జరిగింది.ఈ పాఠశాలకు బోధనకు వెళ్లే క్రమంలో అగ్ర కులాల వాళ్లతో చాలా వేధింపులకు గురవడం జరిగిందని అవన్నీ తట్టుకొని తను



బాలిక మహిళా విద్యాభ్యాసానికి అహర్నిశలు కృషి చేశారు. అలాంటి సావిత్రి భాయి పూలే జీవితం మనందరికీ ఆదర్శమని వారి దంపతుల జీవితాన్ని ఆదర్శం తీసుకొని మనం కూడా కష్టపడి జీవితంలో పైకి ఎదగాలని ప్రధానోపద్యాయులు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డి.భిక్ష,బి. వెంకటేష్,జి సక్రాం,డి వీరన్న, సిహెచ్,వెంకటేశ్వర్లు,ఎం. రాంబాబు,పాఠశాల వార్డెన్ బి.వెంకటేశ్వర్లు మహిళా ఉపాధ్యాయురాలైన డి తార,ఉషారాణి శ్రావణ కుమారి తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సావిత్రి భాయి పూలే వేషధారి అయిన 10వ తరగతి విద్యార్థి ఏం.జస్వంత్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# మోటార్ సైకిల్ పై శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జనవరి3)మండల పరిధిలోని గుంపెల్ల గూడెం గ్రామానికి చెందిన అయ్యప్ప మాలదారులు గురు స్వామి బాణోత్ రమేష్,కన్నెస్వామి గుగులోత్ శ్యామ్ లు శుక్రవారం మోటార్ సైకిల్ పై శబరిమలై యాత్రగా బయలుదేరి వెళ్లారు.సుమారు 1200కిలో మీటర్ల ప్రయాణాన్ని మూడు రోజులలో పూర్తి చేయనున్నట్లు వారు తెలిపార ు.వారి యాత్రను దిగ్విజయంగా సాగాలని కోరుకుంటూ స్థానిక మాలదారులు కారేపల్లి వరకు అయ్యప్ప శరణాలతో తోడుగా వెళ్లి సాగనంపారు.

# స్వాములతో భిక్ష చేస్తున్న ...ఇమ్మడి

**-అయ్యప్ప మాలదారులకు బీసీ కాలనీలో కన్యస్వామి ఇంట్లో భిక్ష..గురువు స్వామి గోడుగు**




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జనవరి3)మండల కేంద్రంలోని బీసీ కాలనీ నివాసి మాజీ వార్డ్ సభ్యుడు టంటం వెంకన్న మొదటిసారిగా మాల ధారణ వేసిన కన్య స్వామి ఇంట్లో శుక్రవారం అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసినారు. అయ్యప్ప స్వాముల ఆహ్వానం మేరకు పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు గురు స్వాములు గోడుగు శ్రీనివాసరావు స్వామి,బలకృష్ణ స్వామి జంగా వేంకటేశ్వర స్వామి బోల్ల కొమరయ్య స్వామిలతో కలసి భిక్ష చేశారు.అయ్యప్పలతో కలసి భిక్ష చేయడం ఎంతో పుణ్యం అద్రుష్టం అని ఇమ్మడి అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తొగర శ్రీను మేకల సతీష్ స్వామి, రాము స్వామి తదితరులు పాల్గొన్నారు.

# 194 సావిత్రి భాయి పూలే వర్ధంతి ఘనంగా నిర్వహించిన..

**-సింగరేణి అంబేద్కర్ యువజన సంఘం**

**-భారతదేశ తొలి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జనవరి3)మండల కేంద్రమైన సింగరేణి గ్రామంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద భారతదేశ తొలి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే194వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు ఆదర్ల రాములు కన్వీనర్ బానోత్ రాములు పెద్దలు చంద్ర ప్రకాష్ జడల వెంకటేశ్వర్లు మేదరి టౌని పెద్దలు పొక్కిలి యుగంధర్ పెద్దలు సమ్మయ్య తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు సోమందుల నాగరాజు దానబోయిన సమ్మయ్య తడికమల్ల నరేష్ శనగ రాంబాబు బందెల రామారావు తాజుద్దీన్ గంపల వేణు,భయ్యా నాగేశ్వరరావు ఆదర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపవాస ప్రార్థన కూడికను పురస్కరించుకొని..

**-ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జనవరి3)మండల పరిధిలోని మాదారంలో గల ప్రభుయేసు ప్రార్థనా మందిరంలో శుక్రవారం ఉపవాస ప్రార్థన కూడికను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.ఇందులో హైదరాబాదుకు చెందిన ప్రముఖ ముఖ్య ప్రసంగికులు జాషువా,ప్రేమ్ సాగర్,పాల్ రాజ్లు హాజరై బైబులు వ్యాఖ్యాలను సంఘస్తులకు బోధించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ తన్నీరు పురుషోత్తం చౌదరి,కుసుమ,మధుసూదన్ రావు,వెంకటేశ్వర్లు,సురేష్, శ్రీనివాసరావు,కరుణ,కార్తిక్,సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు భూములు దక్కే వరకు పోరాటం ఆగదు

– పేదల కోసం నిరంతరం పోరాడేది సిపిఐ మాత్రమే.

– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

గూడు లేని పేదలకు గూడు కల్పించాలని గత కొన్ని నెలలుగా వేంసూర్ లో సాగుతున్న పోరాటం అధికారులు స్పందించకపోవడంతో ప్రభుత్వ భూమిని ఆక్రమించి పేదలు గుడిసెలు వేయటానికి సన్నద్ధమై పోరాటం ప్రారంభించారు .పేదలు ప్రారంభించిన పోరాటానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ,మహిళా సమాఖ్య నియోజ కవర్గ కన్వీనర్ ఎస్.కె .రంజాన్ బి,వేంసూర్ శాఖా కార్యదర్శి ఎస్.కె .లాల్ మహమ్మద్ నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ, భూమికోసం భుక్తి కోసం పీడిత ప్రజల కోసం దున్నేవాడికే భూమి కావాలని పేదోడికి కనీసం తలదాచుకోవడానికి గుడిసె కావాలని,సిపిఐ ఒంటరిగా పోరాటాన్ని కొనసాగిస్తుందని,100 సంవత్సరాల సిపిఐ పార్టీ నిర్వహించి అనేక పోరాటాల ఫలితంగా దేశంలో రాష్ట్రంలో లక్షలాది ఎకరాల భూములు పేదలకు ఇవ్వడం జరిగిందని,లక్షలాది మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని,ఆనాడు అమరవీరుల స్ఫూర్తితో నేడు వేంసూరు మండల కేంద్రంలో పేదల కోసం సిపిఐ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూపోరాటాన్ని ప్రారంభించడం జరిగిందని,పేదలకు భూములు దక్కేవరకు పోరాటం కొనసాగుతుందని సిపిఐ జిల్లా



కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు.పేదలు,బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఐ పార్టీ నేడు పేదలకు భూముల కోసం అనేక రోజులుగా అధికారులు చుట్టూ తిరిగి వేసారి పోయిందని,చేసేదిలేక సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బి కే ఎం యు ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమి ఆక్రమించి గుడిసెలు వేసుకోవడం జరుగుతుందని,పేదలు ఐక్యంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఎన్ని ఇబ్బందులు వచ్చినా భూమి సాధించుకునే వరకు పోరాడాలని అందుకు పేదలందరు సిద్ధంగా ఉండాలని దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యాగసిరి వెంకటేశ్వరరావు, వెంకటమ్మ, సుబ్బారావు,ఏ ఐ వై ఎఫ్ నాయకులు ఎస్ కె.హమీద్,అజయ్, రమేష్, సుభద్రా,లక్ష్మి ,సలీమా,మీరావలి,ఆ యేషా,వెంకటేశ్వరమ్మ, చెన్నారావు, అంజమ్మ,సత్యవాణి ,ప్రవంతి,పేదలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనవరి 8న ఖమ్మం జిల్లా కు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ రాక

– జనవరి 8న ఏన్కూర్ లో జరిగే ఈ జిల్లా సమావేశానికి లక్షలాదిగా తరలిరావాలి

– జనవరి 7న ఖమ్మం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి కళాకారుల రథయాత్ర ప్రారంభం

– ఈ కార్యక్రమాలకి ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ఎమ్మెస్ ఎఫ్ ప్రతి కార్యకర్త ఒక దప్పుతో కచ్చితంగా రావాలి



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

జనవరి 8న ఉమ్మడి ఖమ్మం జిల్లా లక్ష డబ్బులు వెయ్యి గొంతులు జిల్లా సమావేశం జరగనున్నది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరుకానున్న సందర్భంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి.ఎంఎస్ఎఫ్ మాదిగ కళామండలి డప్పు కళాకారులు కవులు అనుబంధ సంఘాలు తో ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతగా తీసుకొని జనవరి 8న ఏన్కూర్ లో జరగబోయే ఉమ్మడి ఖమ్మం జిల్లా సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొని. కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచూ.. మరి ముఖ్య గమనిక ప్రతి కార్యకర్త ఒక దప్పు కచ్చితంగా తీసుకొని రావాల్సిందిగా తెలియజేయడం. అదేవిధంగా జనవరి 7న ఖమ్మం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభం కానున్న కళాకారుల రథయాత్రకు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయవలసిందిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి చింతిరాల నాగభూషణం .ఎం ఎస్ పి నాయకులు పగిడిపల్లి బాబు ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గోవింద సురేష్ పిలుపునిచ్చారు .మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం చేస్తున్నారని అన్నారు అందులో భాగంగా ఫిబ్రవరి 7 తారీఖున హైదరాబాదులో వెయ్యి గొంతులు లక్ష డబ్బులు అనే నినాదంతో ప్రదర్శన చేపట్టడం జరుగుతుందని తెలిపారు ఈ ప్రదర్శన విజయవంతం చేయడంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏన్కూరులో ఈనెల 8న జరగనున్న జిల్లా సమావేశానికి సమావేశానికి ముఖ్యఅతిథిగా గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారు హాజరవుతున్న సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టేకుమట్ల బాబు పోలుపొంగు రాంగోపాల్ ఆరెంపల లెనిన్ దరగయ్య మల్లన్న తదితరులు పాల్గొన్నారు

## టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం.





**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-**

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని ఎర్రుపాలెం మండలంలో వివిధ పాఠశాలల్లో టిఎస్.యుటీ.ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.టిఎస్. యుటీ.ఎఫ్ మండల ఉపాధ్యక్షురాలు,మండల ఇంగ్లీష్ టీచర్స్ ఫోరం కన్వీనర్ టి రత్నమ్మ , మహిళా కన్వీనర్ ఎస్. వెంకమ్మ,భీమవరం హెడ్ మాస్టర్ జ్యోతి,మహిళా కార్యదర్శి సిహెచ్.శివ పార్వతిల ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రత్నమ్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం టీఎస్.యుటిఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు.టీఎస్.యుటిఎఫ్ గత కొన్ని సంవత్సరాల నుంచి డిమాండ్ చేస్తుండవల్ల ప్రభుత్వం ఈ రోజున మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని అధికారకంగా ప్రకటించడం సంతోషదాయకమని అన్నారు.సావిత్రిబాయి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఆమె సమాజానికి 1831 సంవత్సరం నుండే మహిళా విద్యాభివృద్ధికి బీజాలు వేశారని కొనియాడారు.పూలే బాటలోనే ఉపాధ్యాయు లు,విద్యార్థులు నడవాలని కోరారు. జిల్లాకార్యదర్శి అనుమోలు కోటేశ్వర రావు,మండల కార్యదర్శి నంద్రు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు లు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్యా వ్యాప్తికే కాక సమాజంలో ఆరోజు లలో ఉన్నటువంటి రుగ్మతల్లో బాల్య వివాహాల్ని ఆపాలని, వితంతు వివాహాలను జరపాలని, సతీసాగమనాన్ని నిషేధించాలని ఆమె పోరాడారని తెలిపారు. ఆమె పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటి మహిళలు ఈ సమాజంలో రుగ్మతను వ్యతిరేకించి వాటికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి నీలం సైదారావు, ప్రధానోపాధ్యాయులు శ్యాం బాబు, రాజు, ఉపాధ్యాయులు టి వెంకటేశ్వర రావు,వై నాగమణి,శైలజ, ఎస్ కె కరీ మున్నీసా,యమున, సీతాకుమారి,వత్సలత దేవి,కే శ్రీలత, రత్నకుమారి,ఇందిర, పరిమళ,డి రమేష్,ఎం రవికుమార్,ఎం పుల్లయ్య, బాబి,హసన్ సాహెబ్, రాజు,జమలయ్య, నాగరాజు,సత్యనారాయణ,నాగేశ్వరరావు, భూమయ్య,నవీన్, నరసింహరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బేబిమూన్ పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

ఖమ్మం నగరంలోని బేబీ మూన్ పాఠశాలలో సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్ ఎస్సై విజయక ుమార్, హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భముగా ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సమాజంలో సాధారణ నేరాలతోపాటు సైబర్ క్రైమ్స్ చాలా వేగవంతముగా పెరుగుతు న్నాయని ఈ నేరాల పట్ల పెద్దలే కాకుండా విద్యార్థులు కూడా అప్రమత్తంగా ఉండి ఆ నేరాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.143 కోట్ల జనాభా కలిగి ఉన్న మన ఆధునిక భారత దేశంలో ఈ సైబర్ క్రైమ్ నేరాల ప్రభావం విపరీతంగా ఉన్నదని క్రమశిక్షణ శాంతి నెలకొల్పటమే చట్టం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కంప్యూటర్స్ ఉపయోగించి చేసే నేరాలని సైబర్ నేరాలు అంటారని మొబైల్ ఫోన్లు ఎక్కువగా వాడటం అలాగే ఫేస్బుక్ , వాట్సాప్ , ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ మొదలైన సోషల్ మీడియాని ఉపయోగి ంచడం వలన ఫైనాన్షియల్ , నాన్ ఫైనాన్షియల్ అని రెండు రకాలుగా జరుగుతాయని అన్నారు . సైబర్ క్రైకు ప్రధాన కారణం మొబైల్ ఫోనేనని సూచించారు. సైబర్ నేరగాళ్లు ఆలోచన హ్యాక్ చేయడం ద్వారా నేరాలకు పాల్పడతారని మనం కామన్ సెన్స్ తో మెలకువగా ఉన్నట్లయితే ఈ నేరాల నుంచి తప్పించుకోవచ్చు అని ఉద్బోధించారు.సైబర్ నేరాలు ఎలాగైనా ఏ విధంగానైనా ఎప్పుడైనా జరగవచ్చునని ముఖ్యంగా మనీ జాబ్స్, గేమ్స్ వీటిని ఆసరాగా చేసుకొని మోసం చేస్తుంటారని, అన్నోన్ మెసేజెస్, లింక్స్ ని ఓపెన్ చేయవద్దని నేరగాళ్ల భాషను కూడా అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎక్కడైనా ఊరికే డబ్బులు రావని , నేరగాళ్ల ఆశ, భయపెట్టి నేరాలు చేస్తారని దానిమీద మనకు సరైన అవగాహన ఉండాలని తెలిపారు. సామాజిక అవగాహన కలిగి అన్నోన్ ఫోన్ నంబర్స్ ను గాని లింకునుగా లిఫ్ట్ చేయకూడదని మొబైల్ ఇంటర్నెట్ ఉన్నంతకాలం ఈ సైబర్ నేరాలు జరుగుతూనే ఉంటాయని మనమే కామన్ సెన్స్ తో ఆలోచించి తగు జాగ్రత్తలు తీసుకొని తప్పించుకోవాలని సూచించారు ప్రధానంగా ఈ కాలంలో డిజిటల్ నేరాలు బాగా జరుగుతున్నాయని వాటిని నివారించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా ఈ సైబర్ నేరాలు ప్రధానంగా అత్యాశ వలన జరుగుతున్నాయని సూచించారు




సైబర్ నేరాల కేసు నమో దులకు న్యాయ సలహాలకు సంప్రదించాల్సిన నంబరు 1930 లేదా డబ్ల్యు డబ్ల్యు డాట్ సైబర్ క్రైమ్ డాట్ గౌట్ ఇన్ సంప్రదించాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న , డైరెక్టర్ కేసా భాస్కర్ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలకు సంబంధించిన చక్కని అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యార్థుల్లో చక్కని అవగాహన కలిగించినందుకు ఎస్ఐ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం....

**-రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**-ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి ఖమ్మం రూరల్ మండలంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి పర్యటించి యం.వి. పాలెంలో రూ. 66.10 లక్షలతో నిర్మించ నున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, యం.వి. పాలెం నుండి గోళ్ళపాడు వరకు రూ. 2 కోట్ల 60 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కాచిరాజుగూడెం గ్రామంలో రూ. 18 లక్షలతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు, సి.ఆర్.ఆర్. నిధులు రూ. 2 కోట్ల 75 లక్షల అంచనా వ్యయంతో చింతపల్లి ఆరెకోడు తండ నుండి తిరుమలాయపాలెం బి.టి. రోడ్డు వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మార్పు కావాలని ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిందని, ధనిక రాష్ట్రమైన తెలంగాణను గత పాలకులు అప్పుల పాలు చేశారని, రాష్ట్ర అప్పులు ప్రతినెల చెల్లిస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పేదల చిరకాల కోరిక సొంత ఇండ్లు ఉండాలని, ఆ కలను మన ఇందిరమ్మ రాజ్యం నెరవేరుస్తుందని, పాలేరు నియోజక వర్గానికి ఇండ్లు అధికంగా మంజూరు చేస్తానని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని మంత్రి స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 21 వేల కోట్లతో రెండు లక్షల రుణమాఫీ చేశామని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని, సంక్రాంతి పండుగ నుంచి సాగు చేసే రైతులకు రైతు భరోసా పథకం అందిస్తామని అన్నారు. యం.వి. పాలెం గ్రామంలో కోటి రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టామని, పనులు ఇప్పటికే పూర్తి చేసి బిల్లులు అప్ లోడ్ చేశామని, రోడ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత డ్రైయిన్ నిర్మాణం చేపడతామని అన్నారు. రాబోయే వర్షాకాలం లోపు గోల్లపాడు నుంచి యంవి పాలెం రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ నెరవేరుస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, కొత్తగూడెం నుంచి సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పనులకు శ్రీకారం చుడుతూ మంత్రి వచ్చారని, అదేవిధంగా గత వరద సమయంలో వచ్చిన ఆపద మరోసారి రాకుండా 17 కిలోమీటర్ల రిటైనింగ్ వాల్ నిర్మాణంపై ఖమ్మం కలెక్టరేట్ లో రివ్యూ చేశారని, జూలై నాటికి రిటైనింగ్ వాల్ పూర్తి చేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, మార్కెట్ కమిటీ అధ్యక్షులు, ప్రజాప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్ కంపెనీ...2025నూతన సంవత్సర డైరీ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి పొంగలేటి శ్రీనివాసరెడ్డి.





**ఖమ్మం సూర్య బ్యూరో న్యూస్**

ప్రముఖ బాలాజీ రియల్ ఎస్టేట్ కంపెనీ 20 25 నూతన సంవత్సర డైరీ క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖామాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్ కంపెనీ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వత్సవాయి రవి తో పాటు కంపెనీ బృందం ఆధ్వర్యంలో మంత్రి ఆవిష్కరింపజేశారు. గురువారం రాత్రి మంత్రి పొంగలేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తొలుత బాలాజీ ఎస్టేట్ చైర్మన్ శ్రీ వత్సవాయి రవి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి పొంగిలేటి ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్ కంపెనీ నూతన సంవత్సరంలో మరింత అభివృద్ధి వైపు పయనించాలని, రానున్న కాలంలో సంస్థ గొప్ప స్థాయికి చేరుకోవాలని కస్టమర్లకు శ్రేయోభిలాషులకు బంధువులు మిత్రులకు మరిన్ని సేవలు అందించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. చైర్మన్ తో పాటు సీనియర్ డైరెక్టర్స్ సీనియర్ మేనేజర్స్ మాజీ ఎంపీపీ మధు పలువురు ప్రముఖులు మంత్రి పొంగిలేటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు సంస్థ ద్వారా మరిన్ని సేవలు అందించి ముందుకు సాగాలని తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని మంత్రి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.



# పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

**-అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**-అమ్మ ఆదర్శ పాఠశాల పనుల బిల్లుల చెల్లింపు పూర్తి చేయాలి**

**-పిల్లలకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం కామన్ డైట్ అందించాలి**

**-అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, నరేగ, పిఎం శ్రీ, హాస్టల్ లో సదుపాయాలు, తదితర వాటిపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, నరేగ, పిఎం శ్రీ, హాస్టల్ లో సదుపాయాలు, తదితర వాటిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పీఎం శ్రీ పథకం క్రింద ఎంపికైన పాఠశాలల్లో నిర్దేశించిన అభివృద్ధి పనులను పక్కాగా నిర్వహించాలని సూచించారు. ఈ పాఠశాలల్లో లైట్లను గ్రీన్ పాఠశాల కాన్సెప్ట్ ప్రకారం పూర్తి స్థాయిలో ఎల్.ఈ.డీ. గా మార్చాలని, దీనికి సంబంధించి అవసరమైన బల్బులు, లైట్ల వివరాలను తెలంగాణ రెడ్కోతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు కోసం గ్రౌండ్ లెవెలింగ్, ఫెన్సింగ్ పనులు చేపట్టాలని, అవసరమైన మొక్కలను ఉచితంగా పంపిణీ చేయుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పాఠశాలలో వాటర్ హార్వెస్టింగ్ చర్యల క్రింద ఇంకుడు గుంతల తవ్వకం కోసం ప్రతిపాదనలు తయారు చేసుకోవాలని, గ్రామ పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నరేగా ద్వారా ఈ పనులు చేపట్టాలని అన్నారు. పాఠశాలల్లోని విద్యార్థులకు వెలుగు మట్ల అర్బన్ పార్క్, సమీపంలో గల అటవీ ప్రాంతాల్లో పిక్నిక్ వంటివి ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణంపై అవగాహన కల్పించేలా చూడాలని అన్నారు. పి.ఎం శ్రీ క్రింద ప్రీ ప్రైమరీ గ్రాంటు క్రింద వచ్చే నిధులతో సమీపంలో గల అంగన్వాడి కేంద్రాల రెన్నోవేషన్ పనులు చేపట్టాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలోని పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, వాటి స్థితిగతులు, బిల్లుల చెల్లింపుపై అదనపు కలెక్టర్ మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం అందుబాటు లో ఉన్న నిధుల నుంచి పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులు చెల్లింపు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో రాబోయే 10వ తరగతి, ఇంటర్ పరీక్షలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధన కోసం ప్రత్యేక తరగతులను నిర్వహించాలని అన్నారు. పిల్లలకు అవసరమైన స్టడీ మెటీరియల్, ప్రత్యేక తరగతుల సమయంలో స్నాక్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంటర్ పరీక్షలు ముగిసిన తర్వాత ఎంసెట్, జేఈఈ, నీట్ వంటి పోటి పరీక్షలకు శిక్షణ అందించేందుకు 150 మంది విద్యార్థులు, ప్రతి సబ్జెక్టుకు 4 జూనియర్ లెక్చరర్ల చొప్పున ఎంపిక చేసి వివరాలు అందించాలని సూచించారు. హాస్టల్స్ లో పిల్లలకు అవసరమైన సదుపాయాలు కల్పించుటకు చర్యలు చేపట్టాలని, డార్మంటరీలో పిల్లల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన మంచాలు, దుప్పట్లు అందుబాటులో ఉండేలా చూడాలని, పిల్లలకు డైనింగ్ ఏర్పాట్లు, హాస్టల్స్ పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లోని స్టోర్ రూమ్, క్లీనింగ్ ఏరియా, వంట గది పరిసరాలు సంపూర్ణ పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. గురుకులాలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీ లను పారిశుధ్య పర్యవేక్షణకు ఫార్మాట్ తయారు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యత అంశంలో రాజీ పడడానికి వీలు లేదని, ఒక సారి వినియోగించిన నూనె మరొకసారి వాడ వద్దని అన్నారు. ఉపాధ్యాయుల కొరత ఎక్కడ ఉన్నా వెంటనే తెలియజేయాలని, పిల్లలు విద్యలో ఎక్కడ వెనుక పడవద్దని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ ప్రకారం సరుకులు సరఫరా చేయని పక్షంలో కాంట్రాక్టర్ ను మార్చాలని అన్నారు. గురుకులాల నిర్వహణకు సంబంధించి ఎదురయ్యే చిన్న, చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు మండల స్థాయిలో పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.